TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

ఆదివారం తెలంగాణ

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 146 | మంగళవారం 06 అక్టోబర్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



అర్థం లేకుండా విమర్శలు

చేస్తారా?: కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్

ఏపీలోని మదనపల్లెలో ఈనెల 2న జరిగిన కార్యక్రమానికి సంబంధించి కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ చేసిన పోస్టుపై అధికార ఎన్డీఏ, ప్రతిపక్ష కాంగ్రెస్ మధ్య రాజకీయ దుమారం నెలకొంది. ఆ కార్యక్రమంలో కొంతమంది ఉద్యోగాలు కావాలని కోరుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను డిమాండ్ చేశారని, ఆమె మాట్లాడుతుండగా మధ్యలో అడ్డుకున్నారని సులేమాన్ ఖాన్ అనే వ్యక్తి ఎక్స్‌లో పోస్టు చేశాడు. ఆ పోస్టును జైరాం రమేష్ రీపోస్ట్ చేస్తూ నిర్మలపై విమర్శలు చేశారు."ప్రజల్లో కేంద్రంపై ఎంత వ్యతిరేకత ఉందో కేంద్ర ఆర్థిక మంత్రి స్వయంగా చూస్తున్నారు.

2



కరెన్సీ నోటును

అవమానించిన మహిళ అరెస్ట్..

మహాత్మా గాంధీపై అసభ్యకరంగా రీల్ చేసినందుకు ఓ మహిళా కంటెంట్ క్రియేటర్ అరెస్టయ్యారు. గుజరాత్‌లోని సూరత్‌కు చెందిన 47 సిమ్రాన్ పటేల్ రీల్స్ చేసి ఇన్‌స్ట్?గ్రాంలో క్రమం తప్పకుండా పోస్టులు పెడుతుంటారు. ఈనెల 1న రూ.500 కరెన్సీ నోటు తీసుకుని ఒక రీల్ చేశారు. ఆ రీల్‌ను ఇన్‌స్టాగ్రాంలో పోస్టు చేశారు. అయితే, ఆ రీల్‌లో ఆమె కరెన్సీ నోటును అసభ్యకరంగా హ్యాండిల్ చేశారన్న ఫిర్యాదుతో పోలీసులు ఆమెను అరెస్టు చేసి కటకటాలకు తరలించారు. ముందుగా ఆమె ఇంటికి వెళ్లి సిమ్రాన్‌ను అదుపులోకి తీసుకున్నారు.అయితే, తాను చేసిన పనికి సిమ్రాన్ క్షమాపణలు చెప్పారు.

2



నార్త్‌ఈస్ట్ ఢిల్లీలో ఎన్‌కౌంటర్..

ఇద్దరు నిందితుల కాళ్లలోకి బుల్లెట్లు

నార్త్‌ఈస్ట్ ఢిల్లీ జిల్లాలో ఇవాళ (సోమవారం) పోలీసులు, ఇద్దరు అనుమానిత గ్యాంగ్ సభ్యుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో మొహమ్మద్ కైఫ్, మొహమ్మద్ జసీమ్ అనే ఇద్దరు నిందితులు గాయపడ్డారు. అనంతరం పోలీసులు వారిని అరెస్ట్ చేసి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఉస్మాన్‌పూర్‌లోని తమ ఇంటికి చేరుకునేందుకు గ్యాంగ్ సభ్యులు కైఫ్, జసీమ్ అటవీ ప్రాంతం మీదుగా వెళ్లనున్నారనే సమాచారం.



2లో..

సీఈసీ రాజీనామా చేయాలి..

బ్యాలెట్ పేపర్లతోనే ఎన్నికలు నిర్వహించాలి

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను తక్షణమే రద్దు చేయాలి

ఓట్ల చోరీతో పాటు జేబు చోరీకి తెగబడ్డారు

సీఈసీ వ్యవహారం నేరుగా మోదీ మెడకే చుట్టుకునే పరిస్థితి

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

దేశ రాజధాని ఢిల్లీలో ఓటర్ల జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ , ఎన్నికల కమిషన్ వ్యవహార శైలిపై ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నాయి. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ పార్టీ తరఫున 3 కీలక డిమాండ్లను లేవనెత్తగా, సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.

రామప్పను కాపాడేందుకు

పెద్దఎత్తున ఉద్యమిస్తాం: కేటీఆర్



సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్‌పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (ఖ=) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భూములు దోచుకోవడం అయిపోయిందని.. ఇప్పుడు భూముల లోపల ఉన్న సంపద దోచుకొని, వారసత్వ కట్టడాలను కూల్చడానికి రేవంత్ సర్కార్ కుట్రలు పన్నుతుందని ధ్వజమత్తారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కేటీఆర్ పోస్టు పెట్టారు.



2

ఆ రికార్డులను సమర్పించండి..

ఈసీకి సుప్రీం కోర్టు ఆదేశం

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్నారన్న ఆరోపణలతో దాఖలైన పిటిషన్‌పై సుప్రీం కోర్టు ఈసీకి నోటీసులు జారీ చేసింది. ఓటర్ల నమోదుకు ఉద్దేశించిన పారం-6 నిర్ణయాల రికార్డులను సమర్పించాలని ఆదేశించింది. ఫారం-6 సవరణలు, ఓటర్ల జాబితా సవరణ నిర్ణయాలను సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైన విషయం తెలిసిందే.

సన్న బియ్యం ధరలపై హరీశ్ ఫైర్..

నాలుగు నెలల్లో 25 శాతం పెరిగాయంటూ విమర్శలు



2

అక్టోబర్ 5: రాష్ట్రంలో నిత్యావసర ధరల నియంత్రణపై కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిందంటూ మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ధరల పెరుగుదలతో సామాన్యుడిపై పెను భారం పడుతోందన్నారు. వెంటనే ధరల పెరుగుదలపై సమీక్ష నిర్వహించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రికార్డు స్థాయిలో పంట ఉత్పత్తి సాధించామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోందన్నారు.

సింగరేణి కార్మికుల సమస్యలను

పరిష్కరించాలంటూ కవిత ఆందోళన

2



సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ తెలంగాణ రక్షణ సేన ఆందోళనకు దిగింది. ఈరోజు(సోమవారం) పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో.. నగరంలోని సింగరేణి భవన్ ముట్టడికి యత్నించారు.



2

గోల్డ్ షాప్‌లో భారీ చోరీ.. రూ.2 కోట్ల వజ్రాల అపహరణ

2

యూఎస్, ఇరాన్ యద్ధానికి

ఇంకా పరిష్కారం రాలేదు: అరాఘ్చి



అమెరికా– ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధానికి ఇంకా పరిష్కారం దొరకలేదని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి అన్నారు. న్యాయం, ఇచ్చిపుచ్చుకొనే మార్గాల ద్వారానే రెండు దేశాల మధ్య ఒక ఒప్పందం కుదిరే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ఆదివారం టెహ్రాన్‌లో దౌత్యవేత్తలు, విదేశాంగ ప్రతినిధులతో సమావేశంలో ఆయన మాట్లాడారు.

అర్థం లేకుండా విమర్శలు చేస్తారా?: కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్

ఇంటర్‌నెట్ డెస్క్:

ఏపీలోని మదనపల్లెలో ఈనెల 2న జరిగిన కార్యక్రమానికి సంబంధించి కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ చేసిన పోస్టుపై అధికార ఎన్డీఏ, ప్రతిపక్ష కాంగ్రెస్ మధ్య రాజకీయ దుమారం నెలకొంది. ఆ కార్యక్రమంలో కొంతమంది ఉద్యోగాలు కావాలని కోరుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను డిమాండ్ చేశారని, ఆమె మాట్లాడుతుండగా మధ్యలో అడ్డుకున్నారని సులేమాన్ ఖాన్ అనే వ్యక్తి ఎక్స్‌లో పోస్టు చేశాడు. ఆ పోస్టును జైరాం రమేష్ రీపోస్ట్ చేస్తూ నిర్మలపై విమర్శలు చేశారు.“ప్రజల్లో కేంద్రంపై ఎంత వ్యతిరేకత ఉందో కేంద్ర ఆర్థిక మంత్రి స్వయంగా చూస్తున్నారు. ఉద్యోగాలు కావాలని అడిగిన వారికి.. ఏపీ సీఎం చంద్రబాబు జోక్యం చేసుకొని నచ్చచెప్పాల్సి వచ్చింది” అని జైరాం ట్వీట్ చేశారు. దీంతో ఆయన పోస్టుపై ఎన్డీఏ, టీడీపీ నేతలు తీవ్రంగా స్పందించారు. ఆయన వ్యాఖ్యలను నిర్మలా సీతారామన్ కొట్టివేశారు. “నమ్మలేకపోతున్నా. ఆ పోస్టుపై జైరాం అర్థం లేకుండా స్పందించారు. ఆ కార్యక్రమానికి హాజరైన టీడీపీ, జనసేన పార్టీ కార్యకర్తలు వాస్తవానికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను కలవాలనుకున్నారు. ఆ ఇద్దరు లీడర్లను కలిసేందుకు ఆ కార్యకర్తలు ఎంతో ఉత్సాహం చూపారు. కార్యక్రమం ముగిసిన తర్వాతే తమను కలవాలని చంద్రబాబు వారికి సూచించారు. కానీ, జైరాం మాత్రం ఏదో పోస్టు చేశారు’ అని నిర్మల ట?్వీట్ చేశారు.

జైరాంకు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ కౌంటర్

జైరాం రమేష్ చేసిన పోస్టుకు సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ కౌంటర్ ఇచ్చారు. “జైరాంజీ.. మీరు చేసిన వ్యాఖ్యలు వాస్తవానికి దూరంగా ఉన్నాయి. అక్కడ జరిగిన దానిని ప్రజల కోపంగా మీరు చిత్రీకరిస్తున్నారు. కానీ, ప్రజల నుంచి ఆ కార్యక్రమానికి ఊహించని స్పందన వచ్చింది. దీంతో కార్యక్రమం సజావుగా సాగేందుకే నేను జోక్యం చేసుకోవాల్సి వచ్చింది” అని చంద్రబాబు ‘ఎక్స్’ లో రిప్లై ఇచ్చారు. వాస్తవాలను ధ్రువీకరించుకోకుండా జైరాం రమేష్ తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారని లోకేశ్ కూడా మండిపడ్డారు.

కరెన్సీ నోటును అవమానించిన మహిళ అరెస్ట్..

ఇంటర్‌నెట్ డెస్క్:

మహాత్మా గాంధీపై అసభ్యకరంగా రీల్ చేసినందుకు ఓ మహిళా కంటెంట్ క్రియేటర్ అరెస్ట య్యారు. గుజరాత్‌లోని సూరత్‌కు చెందిన 47 సిమ్రాన్ పటేల్ రీల్స్ చేసి ఇన్స్ట?గ్రాంలో క్రమం తప్పకుండా పోస్టులు పెడుతుంటారు. ఈనెల 1న రూ.500 కరెన్సీ నోటు తీసుకుని ఒక రీల్ చేశారు. ఆ రీల్‌ను ఇన్‌స్టాగ్రాంలో పోస్టు చేశారు. అయితే, ఆ రీల్‌లో ఆమె కరెన్సీ నోటును అసభ్యకరంగా హ్యాండిల్ చేశారన్న ఫిర్యాదుతో పోలీసులు ఆమెను అరెస్టు చేసి కటకటాలకు తరలించారు. ముందుగా ఆమె ఇంటికి వెళ్లి సిమ్రాన్‌ను అదుపులోకి తీసుకున్నారు.అయితే, తాను చేసిన పనికి సిమ్రాన్ క్షమాపణలు చెప్పారు. రీల్‌కు ముందు, రీల్ తరువాత అంటూ ఒక వీడియోను సూరత్ పోలీసులు ఎక్స్‌లో విడుదల చేశారు. ఆ వీడియోలో సిమ్రాన్ క్షమాపణ చెబుతున్న దృశ్యాలు ఉన్నాయి. మహాత్మా గాంధీ ఇమేజ్ ఉన్న ఆ రీల్‌లో అసభ్యకరమైన కంటెంట్, విజువల్స్, సంజ్ఞలు ఉన్నాయని తమకు ఫిర్యాదు అందిందని, అందుకే సిమ్రాన్‌ను అరెస్టు చేశామని చెప్పారు. సామాజిక కార్యకర్త ధర్మేష్ గామి అనే వ్యక్తి చేసిన ఫిర్యాదుతో పోలీ సులు ఆమెపై ఐటీ చట్టంలోని సెక్షన్ 67 కింద కేసు నమోదు చేశారు. సమాజంలోని సామరస్యా న్ని దెబ్బతీసే రీల్స్ పోస్టు చేయవద్దని ఈ సందర్భంగా సూరత్ పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

నార్త్‌ఈస్ట్ ఢిల్లీలో ఎన్‌కౌంటర్.. ఇద్దరు నిందితుల కాళ్లలోకి బుల్లెట్లు

న్యూఢిల్లీ:

నార్త్‌ఈస్ట్ ఢిల్లీ జిల్లాలో ఇవాళ (సోమవారం) పోలీసులు, ఇద్దరు అనుమానిత గ్యాంగ్ సభ్యుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో మొహమ్మద్ కైఫ్, మొహమ్మద్ జసీమ్ అనే ఇద్దరు నిందితులు గాయపడ్డారు. అనంతరం పోలీసులు వారిని అరెస్ట్ చేసి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఉస్మాన్‌పూర్‌లోని తమ ఇంటికి చేరుకునేందుకు గ్యాంగ్ సభ్యులు కైఫ్, జసీమ్ అటవీ ప్రాంతం మీదుగా వెళ్లనున్నారనే సమాచారం నార్త్‌ఈస్ట్ ఢిల్లీ జిల్లా స్పెషల్ స్టాఫ్ పోలీసులకు అందింది. దీంతో ఆ ప్రాంతంలో వారి కోసం మాటు వేశారు. అయితే, పోలీసులు ఎదురుపడగానే నిందితులు వారిపై కాల్పులు జరిపారు. దీంతో ఇరువర్గాల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి.ఈ ఎదురుకాల్పుల్లో నిందితులు కైఫ్, జసీమ్‌ల ఎడమ కాళ్లకు బుల్లెట్ గాయాలు అయ్యాయి. వెంటనే వారిని అదుపులోకి తీసుకుని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఎదురుకాల్పుల్లో ఇద్దరు పోలీసులపై నిందితులు కాల్పులు జరిపారు. అయితే బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు ధరించడంతో బుల్లెట్లు తాకినా ఎలాంటి గాయాలు అవ్వకుండా బయటపడ్డారు. కాగా, నిందితులిద్దరికీ నార్త్‌ఈస్ట్ ఢిల్లీకి చెందిన రషీద్ కేవల్‌వాలా గ్యాంగ్‌తో సంబంధాలు ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ గ్యాంగ్ నాయకుడు రషీద్ కేవల్‌వాలాకు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌తో సంబంధాలు ఉన్నాయని ఆరోపిస్తున్నారు. అరెస్టైన ఇద్దరి నేరచరిత్ర, గ్యాంగ్‌తో వారి సంబంధాలు, ఇతర నేరాల్లో పాత్రపైనా దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో మరిన్ని వివరాలు దర్యాప్తు పూర్తయిన తర్వాత వెల్లడయ్యే అవకాశం ఉంది.

ఆ రికార్డులను సమర్పించండి.. ఈసీకి సుప్రీం కోర్టు ఆదేశం

ఇంటర్నెట్ డెస్క్:

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్నారన్న ఆరోపణలతో దాఖలైన పిటిషన్‌పై సుప్రీం కోర్టు ఈసీకి నోటీసులు జారీ చేసింది. ఓటర్ల నమోదుకు ఉద్దేశించిన ఫారం-6 నిర్ణయాల రికార్డులను సమర్పించాలని ఆదేశించింది. ఫారం-6 సవరణలు, ఓటర్ల జాబితా సవరణ నిర్ణయాలను సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైన విషయం తెలిసిందే. ఈ అంశంపై నేడు సర్వోన్నత న్యాయస్థానం విచారణ ప్రారంభించింది.ఎన్నికల కమిషన్ నిర్ణయాలు ఏకగ్రీవంగా లేదా మెజారిటీతో మాత్రమే జరగాలని ఈ సందర్భంగా సీనియర్ అడ్వకేట్ వికాస్ సింగ్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇద్దరు కమిషనర్ల ఆమోదం లేకుండా నిర్ణయాలు తీసుకోవడం నిబంధనలకు విరుద్ధమని వాదించారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఏకపక్ష నిర్ణయాలను రద్దు చేయాలని కోరారు. ‘జజుజ ఽ జుజంౌష్’ ప్రకారం నిర్ణయాలు ఏకగ్రీవంగా లేదా మెజారిటీతో జరగాలి అని అన్నారు. సీఈసీ ఒంటరిగా నిర్ణయించలేరని స్పష్టం చేశారు. ఇద్దరు ఎన్నికల కమిషనర్ల అభ్యంతరాలను పక్కన పెట్టి నిర్ణయాలు అమలు చేశారని ఆరోపించారు.వికాస్ సింగ్ వాదనల అనంతరం కేంద్ర ఎన్నికల కమిషన్‌కు సీజేఐ ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. ఈసీ సమర్పించిన రికార్డులను పరిశీలిస్తామని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ఫారం-6 మార్పులపై ఏకాభిప్రాయంతో నిర్ణయాలు తీసుకోనట్లైతే వాటిని పక్కన పెట్టే అవకాశం ఉంటుందని కూడా పేర్కొంది.

సీఈసీ రాజీనామా చేయాలి..

బ్యాలెట్ పేపర్లతోనే ఎన్నికలు నిర్వహించాలి

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను తక్షణమే రద్దు చేయాలి

ఓట్ల చోరీతో పాటు జేబు చోరీకి తెగబడ్డారు

సీఈసీ వ్యవహారం నేరుగా మోదీ మెడకే చుట్టుకునే పరిస్థితి

దేశ రాజధాని ఢిల్లీలో ఓటర్ల జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ , ఎన్నికల కమిషన్ వ్యవహార శైలిపై ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నాయి. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ పార్టీ తరఫున 3 కీలక డిమాండ్లను లేవనెత్తగా, సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.

కాంగ్రెస్ పార్టీ 3 కీలక డిమాండ్లు

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కాంగ్రెస్ పార్టీ తరఫున మూడు ప్రధాన డిమాండ్లను ఉంచారు. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (జఙుజ) జ్ఞానేష్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని, ఓటర్ల జాబితా సవరణ పేరుతో చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=) ను తక్షణమే రద్దు చేయాలని, రాబోయే అన్ని ఎన్నికలను ఈవీఎంలతో కాకుండా కేవలం బ్యాలెట్ పేపర్ల ద్వారానే నిర్వహించాలన్న ఈ మూడు డిమాండ్లను ఖర్గే ప్రస్తావించారు. ‘ఈ మూడు డిమాండ్ల సాధన కోసం దేశవ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తలు, ‘ఇండియా’ (×చీణ×ూ) కూటమి భాగస్వామ్య పక్షాలు రోడ్లపైకి వచ్చి పోరాడుతున్నాయి. ఈ ఉద్యమంలో పాల్గొంటున్న పౌర సమాజ సభ్యులకు, యువజన సంఘాలకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుంది. ఢిల్లీ ఆందోళనల



సీపీఐ నేత నారాయణ



సందర్భంగా మహిళా విలేకరులపై జరిగిన వేధింపులను తీవ్రంగా ఖండిస్తున్నాం. దేశంలో నిరంకుశ పాలకులు తీవ్ర భయాందోళనలో ఉన్నారు.’ అంటూ మల్లికార్జున ఖర్గే తన సందేశంలో పేర్కొన్నారు.

ఓట్ల చోరీతో పాటు జేబు చోరీకి తెగబడ్డారు:

మరోవైపు ఢిల్లీలో మీడియా సమావేశంలో మాట్లాడిన సీపీఐ సీనియర్ నాయకుడు నారాయణ, కేంద్ర ప్రభుత్వం, సీఈసీపై తీవ్ర ఆరోపణలు చేశారు. కేరళలో ప్రారంభమైన ఈ ూ×= వ్యవహారం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిందని, ఎలక్షన్ సిస్టమ్‌లో జరుగుతున్న అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమం తీవ్రమవుతోందన్నారు. వాడవాడలా సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారని నారాయణ తెలిపారు. ఒకవైపు ఓట్ల చోరీకి పాల్పడుతూనే, మరోవైపు యూపీఐ (ఖూ×) ని ప్రవేశపెట్టి ప్రజల నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేస్తూ బీజేపీ ప్రభుత్వం జేబు చోరీకి తెగబడిందని కూడా నారాయణ మండిపడ్డారు. గతంలో విద్యామంత్రి రాజీనామాతో ప్రధాని మోదీ గండం నుంచి బయటపడ్డారని, అయితే ఇప్పుడు ఈ సీఈసీ వ్యవహారం నేరుగా ప్రధాని మోదీ మెడకే చుట్టుకునే పరిస్థితి కనిపిస్తోందని నారాయణ వ్యాఖ్యానించారు.

రామప్పను కాపాడేందుకు పెద్దఎత్తున ఉద్యమిస్తాం: కేటీఆర్

హైదరాబాద్,

సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్‌పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (ఖు=) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భూములు దోచుకోవడం అయిపోయిందని.. ఇప్పుడు భూముల లోపల ఉన్న సంపద దోచుకొని, వారసత్వ కట్టడాలను కూల్చడానికి రేవంత్ సర్కార్ కుట్రలు పన్నుతుందని ధ్వజమత్తారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కేటీఆర్ పోస్టు పెట్టారు.

రామప్పకు తీవ్ర ముప్పు..

రామప్ప దేవాలయానికి అతి సమీపంలో ఓపెన్ కాస్ట్ బొగ్గు గని ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవడం దారుణమని కేటీఆర్ మండిపడ్డారు. మీటర్ల కొద్ది లోతులో తవ్వకాలు, బ్లాస్టింగ్స్ చేయడం వల్ల తెలంగాణ శిల్పకళకు ప్రతిరూపం, యునెస్కో ద్వారా ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి, రామప్ప చెరువుకు తీవ్ర ముప్పు వాటిల్లనుందని హెచ్చరించారు. వారసత్వ సంపదను ధ్వంసం చేసే ఈ కుట్రలను బీఆర్ఎస్ పార్టీ వ్యతిరేకిస్తుందని పేర్కొన్నారు. ప్రఖ్యాత రామప్ప దేవాలయానికి హాని చేసే ఓపెన్ కాస్ట్ బొగ్గు గని ప్రతిపాదనను వెంటనే వెనక్కి తీసుకోకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని కేటీఆర్ హెచ్చరించారు.

సన్న బియ్యం ధరలపై హరీశ్ ఫైర్..

నాలుగు నెలల్లో 25 శాతం పెరిగాయంటూ విమర్శలు

హైదరాబాద్,

అక్టోబర్ 5: రాష్ట్రంలో నిత్యావసర ధరల నియంత్రణపై కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిందంటూ మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ధరల పెరుగుదలతో సామాన్యుడిపై పెను భారం పడుతోందన్నారు. వెంటనే ధరల పెరుగుదలపై సమీక్ష నిర్వాహించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రికార్డు స్థాయిలో పంట ఉత్పత్తి సాధించామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోందన్నారు. ఉత్పత్తి పెరిగితే బియ్యం ధరలు ఎందుకు ఆకాశాన్నంటుతున్నాయని మాజీ మంత్రి ప్రశ్నించారు.

హరీశ్ రావు పోస్ట్..

‘సన్న బియ్యం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి .. రేవంత్ సర్కార్ నేల చూపులు చేస్తోంది. నిత్యవసర ధరల నియంత్రణపై కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసింది. సామాన్యుడిపై పెనుభారం పడుతుంటే పౌరసరఫరాల శాఖ మొద్దు నిద్రలో ఉంది. వెంటనే ధరల పెరుగుదలపై సమీక్ష నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలి. నిత్యావసరాల ధరలు సామాన్యుడి నడ్డి విరుస్తుంటే.. ధరలకు అడ్డుకట్ట వేయాల్సిన ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉండటం దారుణం. ప్రభుత్వ నిర్లక్ష్యం, పర్యవేక్షణ వైఫల్యానికి సామాన్య ప్రజలే మూల్యం చెల్లిస్తున్నారు. సన్నబియ్యం ధరలు కేవలం నాలుగు నెలల్లోనే 25 శాతం పెరగడం ప్రభుత్వానికి కనిపించడం లేదా? రికార్డు స్థాయిలో పంట ఉత్పత్తి సాధించామని గొప్పలు చెప్పుకున్న ప్రభుత్వం... మరి ఉత్పత్తి పెరిగినప్పుడు ధరలు తగ్గాల్సింది పోయి.. బియ్యం ధరలు ఎందుకు ఆకాశాన్ని అంటుతున్నాయి?’ అని



ప్రశ్నించారు.‘మీరు ఇస్తున్న సన్నబియ్యం పథకం సఫలం అయితే, ఎందుకు బియ్యం ధరలు అదుపు తప్పుతున్నాయి? మీరు ఇస్తున్న నాణ్యత లేని సన్నబియ్యాన్ని ప్రజలు వినియోగించడం లేదని చెప్పడానికి ఇది నిదర్శనం కాక మరేమిటి? ఆరుగాలం శ్రమించి పంట పండించిన రైతన్నకు ఎమ్ఎస్పీ(మ్రా) పేరిట దక్కుతున్నది నామమాత్రపు ధర. కానీ మధ్య దళారులకు దక్కుతున్నది క్వింటాకు రూ.8000 పై మాటే. రైతుకు గిట్టుబాటు ధర లేదు.. వినియోగదారుడికి అందుబాటు ధర లేదు.. లాభపడుతున్నది మాత్రం మధ్య దళారులు? కళ్లముందే ఈ తతంగం అంతా జరుగుతుంటే, ప్రభుత్వంలో ఎందుకు చలనం లేదు? బియ్యం మాత్రమే కాదు.. ఉల్లి రూ.70, వెల్లుల్లి రూ.240, పల్లినూనె రూ.210, పెసరపప్పు రూ.125, కందిపప్పు రూ.165 ధరలు అడ్డగోలుగా పెరిగితే సామాన్య కుటుంబం ఎలా బతకాలి? వంటింటి బడ్జెట్ తారుమారవుతున్నా.. పౌరసరఫరాల శాఖ ఏం చేస్తోంది? ధరల పర్యవేక్షణ గాలికి ప్రభుత్వం ఏం చేస్తున్నట్లు? ప్రజల జేబులు ఖాళీ అవుతుంటే ప్రభుత్వం ప్రేక్షక పాత్ర పోషించడం కాదు.. వెంటనే చర్యలు తీసుకోవాలి. బ్లాక్ మార్కెట్, అక్రమ నిల్వలు, కృత్రిమ కొరత, అధిక మార్జిన్లపై తక్షణం నిఘీలు నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.. సన్నబియ్యం సహా నిత్యావసరాల ధరలకు వెంటనే అడ్డుకట్ట వేసి, సామాన్యుడిపై పడుతున్న భారం నుంచి ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం’ అంటూ ఎక్స్‌లో హరీశ్ రావు పోస్ట్ చేశారు.

సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ కవిత ఆందోళన

హైదరాబాద్,

సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ తెలంగాణ రక్షణ సేన ఆందోళనకు దిగింది. ఈరోజు(సోమవారం) పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో.. నగరంలోని సింగరేణి భవన్ ముట్టడికి యత్నించారు. సింగరేణి లాభాల్లో కార్మికులకు 35% వాటా చెల్లించాలని, మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకున్న కార్మికులందరినీ అన్ ఫిట్ చేయాలని కవిత డిమాండ్ చేశారు. నెలకు 2 సార్లు మెడికల్ బోర్డు నిర్వహించాలని, మారుపేర్లు (అలియాస్ నేమ్స్) కార్మికుల సమస్య పరిష్కరించాలని పట్టుబట్టారు.

గోల్డ్ షాప్‌లో భారీ చోరీ.. రూ.2 కోట్ల వజ్రాల అపహరణ

మేడ్చల్,

మేడిపల్లిలోని ఓ బంగారం షాప్‌లో భారీ చోరీ జరిగింది. అర్ధరాత్రి షాపు షెట్టర్ తొలగించి మరీ దుండగులు చోరీకి పాల్పడ్డారు. షాపులోకి ప్రవేశించిన దుండగులు సుమారు రూ.2 కోట్ల విలువ చేసే వజ్రాలను అపహరించినట్లు షాపు సిబ్బంది తెలిపారు. డైమెండ్స్‌తో పాటు బంగారు ఆభరణాలు కూడా చోరీకి గురైనట్లు మేనేజర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. వరంగల్ జాతీయ రహదారి మేడిపల్లి మెయిన్ రోడ్డులోని గోల్డ్ షాప్‌లో ఈ సంఘటన జరిగింది. ఈరోజు(సోమవారం) ఉదయం షాప్‌కు వచ్చిన సిబ్బంది చోరీ జరిగినట్లు గుర్తించారు.వెంటనే పోలీసులకు సిబ్బంది సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న మేడిపల్లి పోలీసులు, క్లూస్ టీమ్ ఆధారాలు సేకరించే పనిలో ఉన్నారు. షాపులోని సీసీ కెమెరా ఫుటేజీని పోలీసులు పరిశీలిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు.. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. దాదాపు ఏడు మంది దొంగలు చోరీ చేసినట్టు అనుమానిస్తున్నారు.

రైతులకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం



నకిరేకల్ పట్టణం

నకిరేకల్ పట్టణంలోని కమల్ గార్డెన్స్ లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మ (ూహీూ) -- ఘూ ఆధారిత శిక్షణా కార్యక్రమానికి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు హాజరయ్యారు.ఈ సందర్భంగా వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతులు, రైతులకు అందుతున్న శిక్షణా కార్యక్రమాలు, నైపుణ్యాభివృద్ధి తదితర అంశాలపై కార్యక్రమంలో పాల్గొన్న వారితో ఆయన మాట్లాడారు.రైతులకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాలను అందించేందుకు నిర్వహిస్తున్న ఇటువంటి శిక్షణా కార్యక్రమాల ప్రాధాన్యతను ఈ సందర్భంగా వివరించారు. రైతుల ఆదాయం పెరిగేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే గారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, శిక్షణా సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ అభయస్థంపథకం చేయాలని కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది

జాతీయ అధ్యక్షులు మేడిపాపయ్య మాదిగగారి ఆదేశానుసారం కూరెల్ల రమేష్ గారి ఆధ్వర్యంలో ఆత్మకురు మండల కేంద్రంలో అంబేద్కర్ అభయాసంపథకం అమలు చేయాలని బైక్ ర్యాలీ





నిర్వహించడం జరిగింది. తదనంతరం కలెక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కొంపెల్లి వెంకట్ ఆత్మకూరు మండల అధ్యక్షులు కూరెళ్ళమచ్చగిరి యువసేన మండల అధ్యక్షులు ఉప్పల నరసయ్య కొంగరి రామచంద్రయ్యకొమ్ము సురేష్ ఉప్పల నాగరాజ్ నార్కట్పల్లి సోమయ్య కొమ్ము కుమార్ నార్కట్పల్లి రవి కూరెళ్ల ఉప్పలయ్య నార్కట్పల్లి రాము జోగు కొండయ్య బాకీశ్రీధర్ కదిరే నవీన్ తుమ్మల గూడెం సాయి పంది రవీందర్ పసుపు ఎల్లయ్య మేడి శ్రీను కూరెల్ల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

రూ.9.60 కోట్ల మెగా కేంద్రీకృత కమ్యూనిటీ కిచెన్ -- కాన్సెప్ట్ డిజైన్



మునగాల మండలంలో అక్టోబర్ 6వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క గారు ఈ మెగా కమ్యూనిటీ కిచెన్‌కు శంకుస్థాపన చేయనున్నారు.

2027 మార్చి నాటికి నిర్మాణం పూర్తయిన తర్వాత, సూర్యాపేట జిల్లాలోని 1,029 ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో చదువుతున్న 60,000 మంది విద్యార్థులకు ఇక్కడే అల్పాహారం, భోజనం తయారుచేసి పంపిణీ చేస్తారు.

సింగరేణి కాలరీస్ కంపెనీ సమకూర్చిన



రూ.9.60 కోట్ల జూ= నిధులతో నిర్మితమవుతున్న ఈ వంటశాల, బహుశా భారతదేశంలోనే అత్యాధునిక కమ్యూనిటీ కిచెన్‌గా నిలవనుంది

పేదింటికి కార్పొరేట్ విద్య..

ప్రతి పిల్లవాడి కల నెరవేర్చే దిశగా తెలంగాణ రాష్ట్రం గొప్ప అడుగు
105 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్..
2.70 లక్షల మంది విద్యార్థులకు ప్రత్యక్ష ప్రయోజనము.
ప్రతి స్కూల్ లో 2,560 మంది విద్యార్థులు..
21,000 ప్రాజెక్ట్ వ్యయం.
కార్పొరేట్ స్థాయి విద్యా ప్రమాణాలు లక్ష్యంగా సమగ్ర విద్య.
ఆధునిక వసతులు, స్మార్ట్ క్లాస్ రూమ్స్, ల్యాబ్ లు క్రీడ వసతులు డిజిటల్ లెర్నింగ్ సురక్షిత పరిసరాలు
మీ
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్



జిహెచ్ఎంసి కమిషనర్ శ్రీ కర్ణన్ గారిని కలిసిన టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కార్యదర్శి శ్రీ కొండ్ర ఓంప్రకాష్

హైదరాబాద్ మహానగరపాలక సంస్థ కమిషనర్ కర్ణన్ గారిని వారి కార్యాలయంలో కలిసిన ఓంప్రకాష్ , బడంగ్పేట్ సర్కిల్ జిల్లెలగూడ చందన చెరువు కట్టపై ఆది జాంబవంతుని విగ్రహ



ఏర్పాటు కోసం వారిని అనుమతి కోరడం జరిగింది కట్ట పైనున్నటువంటి మిగతా సామాజిక వర్గాల మహనీయుల విగ్రహాలతో పాటు దళితుల ఆరాధ్య పురుషుడు ఆది జాంబవంతుని విగ్రహం కూడా ఏర్పాటు చేసుకుంటామని వారికి తెలియజేయడం జరిగింది. సానుకూలంగా స్పందించిన కమిషనర్ జెడ్ సి గారికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది అతి తొందరలోనే స్థల పరిశీలన చేసి అనుమతులు మంజూరు చేయాలని కోరడం జరిగినది.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యకులు శ్రీ గజ్జల రాంచందర్, మరో ఉపాధ్యక్షులు పోగుల నరసింహ, దండు యాదయ్య, మంద బలరాం, ముక్కుపల్లి బాలకృష్ణ, జనగే నరేష్, శాఖ శ్రీనివాసులు పాల్గొన్నారు.

పంపిణీ






నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు చెందిన 191 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ళీ) ద్వారా మంజూరైన రూ.85 లక్షల 30 వేల 500 విలువైన చెక్కులను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్స పొందుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.
జవీ=ళీ ద్వారా లబ్ధి పొందిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ప్రజలు అవసరమైన సందర్భాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజల నుంచి వచ్చిన నమ్మకం

యువత నుంచి వచ్చిన ఉత్సాహం
సేవ చేయాలనే బలమైన సంకల్పం



ఈ మూడు కలిస్తే
ఒక నాయకత్వం రూపుదిద్దుకుంటుంది.
ప్రజలతో కలిసి నడుస్తూ
మంచి కోసం ముందుకు సాగుతూ
మార్పు వైపు అడుగులు వేస్తూ
ప్రతి అడుగులో ప్రజల కోసం ఆలోచిస్తూ

నమ్మకాన్ని బలంగా మార్చుకుంటూ
సేవను లక్ష్యంగా చేసుకుంటూ
ముందుకు సాగుతున్న పేరు

గుత్తా అమిత్ రెడ్డి



దళిత నాయకుడు స్వర్గీయ కాకా గడ్డం వెంకటస్వామి గారి జయంతి సందర్భంగా నివాళులర్పించిన టిపిసిసి ఎస్సిడి రాష్ట్ర కార్యదర్శి శ్రీ కొండ్ర ఓంప్రకాష్



RNI.No. TELTEL/2010/32434
ఆవేదన నేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

హింస తప్ప మరేమున్నది?

గత 600 సంవత్సరాలుగా పాశ్చాత్య రాజ్యాల కూటమి తక్కిన ప్రపంచ దేశాలపై హింస సాగించనిది ఎప్పుడు? భూభాగాల కోసం, వనరుల కోసం, బానిసల కోసం, మార్కెట్ల కోసం, ఆధిపత్యాల కోసం. యుద్ధాలు జరిగినప్పుడు, జరగని సమయాలలోనూ. తమ మధ్య జరిగిన పరస్పర ఆధిపత్య యుద్ధాల కోసం కూడా ఇండియా సహా ఇతర దేశాల యువకులను బలవంతంగా సైన్యాలలో చేర్చుకుని బలిపెట్టనిది ఎన్నడు? గత 600 సంవత్సరాల ఘర్షణలు, యుద్ధాలలో ఎన్ని కోట్ల మంది వారి హింస వల్ల బలయ్యారు? వారి దోపిడీల వల్ల ఏర్పడిన కరువు కాటకాలకు, హింసకు బలైనది ఎందరు? వారు ప్రవచించే ప్రజాస్వామ్యమే ఒక వంచన, ఒక హింస కాదా? తమ నిరంతర దోపిడీకి ఒక ముసుగు కాదా? యథాతథంగా ప్రజాస్వామ్య భావన, ఆ వ్యవస్థలు



అత్యద్భుతమైనవి.

అవి ప్రజలు తమ మేలు కోసం మనస్ఫూర్తిగా కోరుకునేవి. పాశ్చాత్య తత్వవేత్తలు కూడా ఎంతో కూలంకషంగా నిర్వచించినవి. అని అంటే చాలా విమర్శలు వచ్చాయి. వారిని హింసావాదులన్నారు. అణచివేశారు. నిజమే. ప్రజాభిప్రాయాన్ని ప్రతిఫలించేందుకు ప్రజాస్వామికమైన ఓటింగ్ వ్యవస్థ ఉండగా అటువంటి మార్గం అక్కర లేదు. కాని ఒకసారి అంతర్జాతీయ దృశ్యాన్ని చూడండి. ప్రపంచంలో అతి గొప్ప ప్రజాస్వామ్యమని, అతి శక్తివంతమైన ప్రజాస్వామ్యమని చెప్పుకునే అమెరికా ఏమి చేస్తున్నది? ఇంకా మాట్లాడాలంటే, ఆధునిక ప్రజాస్వామ్యానికే పుట్టినిల్లు అని చాటుకునే బ్రిటన్ మొదలుకొని, పలు యూరోపియన్ రాజ్యాలు గత 600 సంవత్సరాలుగా చేస్తున్నదేమిటి? తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఆయుధాలను సమకూర్చుకోవటం, ఇతరులపై హింస సాగించటం మినహా మరేమున్నది? వారి చరిత్ర యావత్తూ హింసాత్మకమే. ఇప్పటికిప్పుడు మన కళ్ల ముందు ఎంతెంతో జరుగుతున్నది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్‌ను ఆయుధాలతో బెదిరించక ఒక్క వారమైనా గడవటం లేదు. దాడులు సరేసరి. మొత్తం ఇరాన్ జాతిని, సంస్కృతిని రాత్రికి రాత్రి తుడిచిపెట్టగలనని హెచ్చరిస్తుంటారు. తాము యావత్ ప్రపంచంలోనే అతి శక్తివంతులమని, అట్లా తుడిచిపెట్టగల ఆయుధ సంపత్తి తమకుందని తరచు గుర్తు చేస్తుంటారు. హింస తప్ప మరేమున్నది? +వశీస్త్రతీఖుజూష్ఠఅఽ=వటవతీవఅఽవ ఇరాన్ ప్రజాస్వామికంగా ముందుకు వచ్చి, శాంతియుత అవగాహన కోసం చర్చలకు కూర్చుంటుంది. చర్చలు సాగుతుంటాయి. అవి సంతృప్తికరంగా పురోగమిస్తున్నట్లు మధ్యవర్తులు ప్రకటిస్తారు కూడా. అంతలో అకస్మాత్తుగా, చర్చల మధ్యలోనే, అమెరికా, ఇజ్రాయెల్ కలిసి టెహ్రాన్‌పై బాంబులు వేస్తాయి. ఇరాన్ అధినేతను కుటుంబంతోపాటు పొట్టన పెట్టుకుంటాయి. ప్రపంచం నిర్ఘాంతపోతుంది. తమ చర్యకు కారణమేమిటో ఆ రెండు దేశాలు వివరించవు. హింస తప్ప మరేమున్నది? మీడియా ఊహాగానాలు చేస్తుంది. అధికారిక వర్గాల సమాచారమంటూ కూపీలు లాగుతుంది. యుద్ధ నిపుణులు, రాజకీయ పండితులు విశ్లేషణలు చేస్తారు. చర్చలు, ప్రజాస్వామికమైన పరిష్కారాలు అసలు ఇజ్రాయెల్‌కు ఇష్టం లేదంటారు. వెనిజులా అధ్యక్షుడిని, ఆయన భార్యను అర్ధరాత్రి సైనిక ఆపరేషన్ జరిపి కొన్ని వందల మందిని కాల్చి చంపి, అపహరించుకుపోయినందున అక్కడి ప్రభుత్వం లొంగిపోయిన తరహాలో, ఇరాన్ అధినేత హత్యతో అక్కడి వ్యవస్థ కూడా లొంగిపోగలదన్న వ్యూహాన్ని ఇజ్రాయెల్ రచించి, ట్రంప్‌ను మెప్పించి, ఆ విధమైన దాడి జరిపారని తేల్చి చెప్పుతారు. వర్షపాతం అంచనాల్లో పొరపాట్లు అణ్వాస్త్రాలు వేల కొద్ది అమెరికా వద్ద ఉంటాయి. వంద వరకు ఇజ్రాయెల్ వద్ద ఉంటాయి. మరి కొన్ని వందలు నాటో కూటమి దేశాలకు ఉంటాయి. వీరందరి మిత్రదేశాలు అనేకం శాంతియుత వినియోగం కోసం అణు పరిశోధనలు జరుపుతుంటాయి. వారందరికి వీరు సహకరిస్తుంటారు. ఇటీవలనే సౌదీ అరేబియాకు అటువంటి సహాయ ప్రతిపాదన చేస్తారు. కాని ఇరాన్‌కు మాత్రమే ఎటువంటి అవకాశమూ ఉండరాదంటారు. అణ్వాయుధాలను కాదనటం సరేసరి. శాంతియుత ఉపయోగానికి సైతం వీలు లేదంటారు. అక్కడ తమకు అనుకూలుడైన రాజు పాలించినప్పుడు అణు రియాక్టర్లు అందజేసింది తామే. కాని స్వతంత్రంగా వ్యవహరించే పాలకులు రావటంతో అన్ని సూత్రాలు తలకిందులవుతాయి. తమ ప్రణాళిక ఆయుధాల ఉత్పత్తి కాదని కొత్త ప్రభుత్వం పదే పదే ప్రకటిస్తుంది. అణ్వాయుధ నిరోధక ఒప్పందంపై (ఎన్‌పిటి) ఇజ్రాయెల్ సంతకం చేయకున్నా తాను చేస్తుంది. అణు పరిశోధనా కేంద్రాలను తరచు తనిఖీ చేసేందుకు అంతర్జాతీయ అణు పరిశోధనా సంస్థ (ఐఎఇఎ) ఇన్‌స్పెక్టర్లను అనుమతిస్తుంది. అణ్వాయుధాల వంటి సామూహిక హనన ఆయుధాల తయారీ ఇస్లాంకు విరుద్ధమని, కనుక వాటి ఉత్పత్తి జరపరాదని తమ ప్రభుత్వానికి ఖమేనీ ఏకంగా ఒకటికి రెండు సార్లు ఫత్వాలు జారీ చేస్తారు. ఏదిఏమైనా సరే. ఇరాన్ ఉన్నది తమ ఆదేశాల మేరకుగాక స్వతంత్రంగా వ్యవహరించే ప్రభుత్వం. అక్కడి అపారమైన చమురు, గ్యాస్ నిల్వలను తమ కంపెనీలకు అప్పగించేది కాదు. కనుక నూటొక్క సాకులు వెతికి దాడులు సాగించవలసిందే. ఇందులో అడుగడుగునా హింస గాక మరేమి కనిపిస్తున్నది?

మార్కెట్లోకి న్యూ హార్నెట్ 125, షైన్ 100 డిఎక్స్

ఆవిష్కరించిన రవాణా, యూత్ అండ్ స్పోర్ట్స్ మంత్రి రాంప్రసాద్ రెడ్డి

అనంతపురం : అనంతపురం ఆర్ ఎఫ్ రోడ్ లోని శివ సాయి హోండా షోరూంలో ఇటీవల హోండా సంస్థ రూపొందించిన న్యూ హార్నెట్ 125, షైన్ 100 డిఎక్స్ సరికొత్త ద్విచక్ర మోడల్స్ ను రాష్ట్ర రవాణా, యూత్ అండ్ స్పోర్ట్స్ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %౫% యువతకు నచ్చే విధంగా హోండా సంస్థ వాహనాలను రూపొందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా శివ సాయి హోండా సంస్థ 21 సంవత్సరాలుగా సుదీర్ఘమైన సేవలు అందించి ప్రజల ఆదరణ పొందడం అభినందనీయమన్నారు. ఈ నేపథ్యంలో 21 వ వార్షికోత్సవం సందర్భంగా తీసిన లక్కీ డ్రా లో సత్య సాయి జిల్లా చెన్నే కొత్తపల్లికి చెందిన వంశీకృష్ణకు లక్కీ డ్రాలో లభించిన ఆపిల్ మొబైల్ ను మంత్రి చేతుల మీదుగా అందించారు. ఈ నేపథ్యంలో శివ సాయి హౌండా అధినేత మల్లికార్జున



మాట్లాడుతూ వాహనదారులకు శివ సాయి హోండా రెండు దశాబ్దాలుగా సేవలందించి ఆదరణ పొందామని చెప్పారు. భవిష్యత్తులోనూ నాణ్యమైన నమ్మకమైన సేవలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ వీర్రాజు, సిటీ యూనియన్ బ్యాంకు మేనేజర్ రాజేష్ శివ సాయి హోండా సేల్స్ మేనేజర్ శేషాద్రి, సర్వీస్ మేనేజర్ షఫీ, టాటా గోల్డ్ ఇన్చార్జ్ రావు, శివ సాయి హోండా అకౌంటెంట్ రాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


ఖర్చులతో సతమతం

అయోమయంలో 58 శాతం కుటుంబాలు వాల్డ్‌పానెల్ బై నుమెరేటర్ రిపోర్ట్

న్యూఢిల్లీ :

పెరిగిన ధరలు, ఖర్చులతో దేశంలోని సగంపైగా కుటుంబాలు సతమతం అవుతోన్నాయి. ఖర్చులను ఎలా అధిగమించాలో అర్థం కావడం లేదని 58 శాతం కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేశాయని వాల్డ్‌పానెల్ బై నుమెరేటర్ రిపోర్ట్‌లో తెలిపింది. వినియోగదారులు బ్రెండ్స్‌ను పరిశోధించే ఈ గ్లోబల్ రీసెర్చ్ సంస్థ 6,000పైగా కుటుంబాల అభిప్రాయాలతో.. ఖర్చా 3.0 అనే అధ్యయనం చేసింది. ఆ వివరాలు.. 2025 మార్చితో ముగిసిన త్రైమాసికంలో భారతీయుల కుటుంబాల సగటు వ్యయాలు 14 శాతం పెరిగి రూ.56,135కు చేరింది. ఇది ఆదాయం కంటే ఎక్కువని వెల్లడించింది. 2022లో సగటు త్రైమాసిక ఖర్చులు సుమారు రూ.42,000గా ఉన్నాయి.

గ్రామీణ ప్రాంతాల్లోని కుటుంబాలు, తక్కువ ఆదాయాలు గల వర్గాలు ఖర్చులలో ఏకంగా 18 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. అదే విధంగా నగరాల్లోని ఉన్నత ఆదాయ కుటుంబాల్లో కూడా త్రైమాసిక ఖర్చులలో 15 శాతం పెరుగుదల నమోదయ్యింది. భారతీయ కుటుంబాల్లో గత మూడేళ్లలో ఆర్థిక ఒత్తిడి విపరీతంగా పెరిగింది. వినియోగదారులు అవసరమైన ఖర్చులను, రుణ బాధ్యతలను సమతుల్యం చేయడానికి ఇబ్బంది పడుతున్నారు. "ఖర్చులు పెరుగుతున్న నగర, గ్రామీణ ప్రాంతాల్లో చాలా కుటుంబాలు అవసరమైన వస్తువులు, పొదుపు, రుణ చెల్లింపులకు ప్రాధాన్యత ఇస్తున్నాయి. వినియోగదారులు తమ ఎంపికలలో మరింత జాగ్రత్తగా ఉంటున్నారు. బ్రాండ్‌లకు ఇది ఒక కీలక సమయం. వారు వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా సరసమైన, అవసరమైన, బాధ్యతాయుతమైన విలువను అందించే విధంగా తమ వ్యూహాలను రూపొందించాలి." అని వరల్డ్‌ప్యానల్ బై న్యూమరేటర్ సౌత్ ఆసియా మేనేజింగ్ డైరెక్టర్ కె రామకృష్ణన్ అన్నారు. దేశంలోని 58 శాతం కంటే ఎక్కువ గృహాలు ఖర్చులను నిర్వహించడంలో ఇబ్బంది పడుతున్నాయని తమ రిపోర్ట్‌లో తేలిందన్నారు. ఇది గత సంవత్సరం 38 శాతంతో పోల్చితే చాలా ఎక్కువన్నారు. కేవలం 17 శాతం కుటుంబాలు మాత్రమే సౌకర్యవంతంగా జీవిస్తున్నాయన్నారు. మిగిలినవారు ఏదో విధంగా ఖర్చులను నిర్వహిస్తున్నాయన్నారు. బడ్జెట్‌లు కుంచించుకుపోతుండటంతో భారతీయ వినియోగదారులు తమ ఖర్చులను ప్రాథమిక అవసరాలపై కేంద్రీకరిస్తున్నారన్నారు. సుమారు 80 శాతం మంది అవసరమైన కిరాణా సామాగ్రిని మాత్రమే కొంటున్నట్లు తెలిపారు. చాలా మంది చౌకైన బ్రాండ్‌లకు మారుతున్నారు. ఆకస్మిక కొనుగోళ్లను తగ్గిస్తున్నారన్నారు.



RNI.No. TELTEL/2010/32434
ఆవేదన నేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

బిజినెస్..

పేపర్‌పై 18 శాతం జిఎస్‌టి అనుచితం

కాగితం విలాస వస్తువు కాదు

తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ ఆందోళన

బిజినెస్ బ్యూరో : కేంద్ర ప్రభుత్వం కాగితంపై 18 శాతం వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) వేసిందని.. ఇది అనుచితమని తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు అభిషేక్ విజయవార్జీ అన్నారు. పేపర్ విలాస వస్తువు కాదని.. ఇది అత్యవసర వస్తువని ప్రభుత్వం గుర్తించాలని సూచించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు, ప్రచురణకర్తలు, ప్రింటర్లు, ప్యాకేజింగ్ పరిశ్రమ సహా సమాజంలో ఎంతో మంది ప్రతిరోజూ ఉపయోగించే ఒక అత్యవసర వస్తువు కాగితం అన్నారు. దీనిపై ఇటీవల జిఎస్‌టిని 18 శాతానికి పెంచడం వల్ల విద్య, సంబంధిత పరిశ్రమలపై అధిక భారం పడుతుందన్నారు. కాగితం కేజీ రూ.70, జిఎస్‌టి ఐదు శాతం కలిపితే రూ.73.50 అవుతుందన్నారు. అదే 18 శాతం జిఎస్‌టి అయితే రూ.82.60 అవుతుందన్నారు. కిలోపై అదనంగా 12 శాతం భారం పడనుందన్నారు. నూతన జిఎస్‌టితో నోటుబుక్స్, పాఠ్య పుస్తకాలు, పరీక్ష పత్రాలు, ప్యాకేజింగ్, రోజువారీ ఉత్పత్తులపై అనేక రెట్లు పెరుగుతుందని చెప్పారు. దేశంలో కాగితం పరిశ్రమ అడవులను నరకడం లేదన్నారు. సొంతంగా చెట్లను సాగు చేస్తుందన్నారు. కాగితంపై జిఎస్‌టిని 5 శాతానికి తగ్గించాలని డిమాండ్ చేశారు.



బాధిత కుటుంబాలను పరామర్శించిన...యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎడవెల్లి వల్లభ రెడ్డి





హైద్రాబాద్ అన్వేషనేత్రం అక్టోబర్ 5 :

రాజవరం గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎడవెల్లి వల్లభ రెడ్డి, నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ గడ్డం సాగర్ రెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు.ఇటీవల ప్రమాదానికి గురైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మున్ననూరు పార్వతమ్మ ,కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పగిడిమర్రి బద్రి ను పరామర్శించి,ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అలాగే సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పిఏసిఎస్ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి



నాగార్జునసాగర్, అన్వేషనేత్రం :

పెద్దవూర మండల కేంద్రంలో ప్రాథమిక సహకార పరిమితి సంఘం భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి పాల్గొని పిఎస్ ఎస్ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి

నాగార్జునసాగర్, అన్వేషనేత్రం :

పెద్దవూర మండలంలో కొత్తలూరు గ్రామపంచాయతీ మహిళ స్వయం సహాయక సంఘ భవనం వెలుగు కార్యాలయం, ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న,స్థానిక శాసన సభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ కొత్తలూరు గ్రామానికి 8 కోట్లతో సిసి రోడ్లు,డ్రైనేజీలు,120 కోట్లతో పామాయిల్



ఫ్యాక్టరీ,50 లక్షలతో 33/11 సబ్ స్టేషన్,మహిళా స్వయం సహాయక సంఘ భవనం వెలుగు కార్యాలయం

నూతన గ్రామపంచాయతీ భవనం,

గ్రామాన్ని అభివృద్ధిలో ముందు ఉంచుతానని హామీ ఇచ్చి,గ్రామంలో ఉన్న సమస్య ఎస్సీ కాలనీ ఇండ్లపై నుండి 11 కెవి లైన్ ఉంది అని చెప్పిన వెంటనే స్పందించి 11 కేవీ లైవ్ షిఫ్టింగ్ చేయిస్తానని, అధికారులకు వెంటనే ఆదేశాలు ఇచ్చిన ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,అధిక సంఖ్యలో మహిళలు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులు,మహిళా సంఘం సభ్యులు,గ్రామవార్డు మెంబర్లు,గ్రామ ఉపసర్పంచ్,గ్రామ సర్పంచ్,పెద్ద మనుషులు,కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు మరియు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



అభయాసం పథకం అమలు చేయాలని,అర్హులైన మాదిగలకు ఇందిరమ్మ ఇండ్లు.. కలెక్టర్కు వినతి

యాదాద్రి భువనగిరి, అన్వేషనేత్రం:

అంబేద్కర్ అభయస్థం పథకం అమలు చేయాలని కలెక్టర్ వినతి పత్రం అందించడం జరిగింది.జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆదేశానుసారం రాష్ట్ర అధ్యక్షులు కేదాస్ మోహన్ మాదిగ పిలుపు మేరకు అంబేద్కర్ అభయాసం అమలు చేయాలని కోరుతూ అలాగే చేవెళ్ల డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కూరేళ్ల రమేష్ మాదిగ జిల్లా అధ్యక్షుడు బొట్ల శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో అడ్డగుడురు నుండి మొదలైన బైకు ర్యాలీ మోత్కూర్ ఆత్మకూరు మీదుగా





బోనగిరి కలెక్టరేట్ చేరుకొని కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కేదాస్ మోహన్ మాదిగ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్ల డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలను మేము అధికారంలోకి వస్తే దళిత బంధు 10 లక్షలు కాకుండా అంబేద్కర్ అభయ హస్తం పేరుతో 12 లక్షల రూపాయల ఆర్థిక సాయం ప్రతి దళిత కుటుంబానికి అందిస్తామని ఆమి ఇవ్వడం జరిగింది అలాగే చేవెళ్ల డిక్లరేషన్లో ఎస్సీ అసైన్మెంట్ ల్యాండ్లను పట్టా భూములుగా మార్చి అమ్ముట కొనుటకు వెసులుబాటు కల్పిస్తామని అన్నారు.పారిశుద్ధ కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 20000 తగ్గకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు అర్హులైన మాదిగలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి బైరపాక నాగరాజు మాదిగ రాష్ట్ర కార్యదర్శి సంగీ స్వామి మాదిగ రాష్ట్ర కార్యదర్శి బాలముల కిరణ్ మాదిగ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం మహేందర్ మాదిగ జిల్లా ఉపాధ్యక్షులు బైరపాక సురేష్ మాదిగ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల యాదగిరి మాదిగ జిల్లా కార్యదర్శి ఇటుకల ఆంజనేయులు యువసేన రాష్ట్ర కార్యదర్శి కొంపెల్లి వెంకట్ మాదిగ కార్యదర్శి జిల్లా కార్యదర్శి కల్వకుంట్ల రమేష్ మాదిగ భువనగిరి మండల అధ్యక్షులు ఇటుకల బాలరాజు మాదిగ ఆలేరు మండల అధ్యక్షులు కృష్ణ మాదిగ మోటకొండూర్ మోటకొండూర్ మండల అధ్యక్షుడు బొట్ల పరమేష్ మాదిగ ఆత్మకూరు మండల అధ్యక్షుడు కూరల మచ్చగిరి మాదిగ అడ్డగూడూరు మండల అధ్యక్షుడు గుండాల మంద మహేష్ మండల అధ్యక్షుడు నత్తి కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర గౌరవ సభ్యులు గంధ మల్ల చంద్రయ్య ముద్దపక రత్నాకర్ పల్లె మైసయ్య దత్తరపు నరేష్ చింతల



సురేష్ ముద్దపాక వేణు సంఘీ అనిల్ భైరపాక యాదగిరి బొట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.



ఈరోజు శాలిగౌరారం మండల కేంద్రం లో అక్టోబర్ 9న బీఎస్పీ ఆధ్వర్యంలో జరగనున్న బహుజన రాజ్యాధికార సమరభేరి పోస్టర్ ని ఆవిష్కరణ చేయడం జరిగింది.



వివాహం అనేది రెండు హృదయాల ఒకే స్వప్నం...



రెండు కుటుంబాల ఒకే బంధం...
మీ ఇద్దరి జీవితంలో ప్రేమ, ఆరోగ్యం, ఆనందం ఎల్లప్పుడూ ఇలాగే విరాజిల్లాలని ఆకాంక్షిస్తూ...
శ్రీ శ్రీమతి మందుల శిరీష భాను కిరణ్ మామ (కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు) గార్లకు వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను

మీ..
కొమ్ము పవన్



సూర్యాపేట మీదుగానే బుల్లెట్ రైలు అలైన్‌మెంట్ ఉండాలి

మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు డిమాండ్


కేంద్రం ప్రతిపాదించిన రూట్‌ను మార్చిన రాష్ట్ర ప్రభుత్వం

దీక్షను విరమింపజేసిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు కొల్లు మధుసూదన్ రావు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ :05 (అన్వేషనేత్రం):

శంషాబాద్ నుండి చెన్నై బుల్లెట్ రైలు అలైన్‌మెంట్‌ను సూర్యాపేట స్టేషన్ మీదుగానే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బుల్లెట్ ట్రైన్ సాధన సమితి ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు విజయవంతంగా 53వ రోజుకు చేరాయి. అఖిల పక్షం మద్దతుతో జరుగుతున్న ఈ దీక్షల్లో భాగంగా సోమవారం భారతీయ జనతా పార్టీ సూర్యాపేట పట్టణ నాయకులు దీక్షా శిబిరంలో కూర్చున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు సంకినేని వెంకటేశ్వరరావు హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం మొదట ప్రతిపాదించిన రెండు అలైన్‌మెంట్లు సూర్యాపేట స్టేషన్ మీదుగానే ఉన్నాయని, అయితే రాష్ట్ర ప్రభుత్వం తన స్వార్థ ప్రయోజనాల కోసం ఈ ప్రతిపాదనలను మార్చిందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు తమ రియల్ ఎస్టేట్ వ్యాపారాల కోసం, స్వలాభం కోసమే రూట్‌ను మార్చారని ఆయన ధ్వజమెత్తారు.. సూర్యాపేటకు ఎప్పటి నుంచో రైలు మార్గం లేదనే విషయాన్ని గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఇక్కడి నుండి బుల్లెట్ రైలు మార్గాన్ని ఇవ్వాలని చూస్తే, రాష్ట్ర ప్రభుత్వం అడ్డుపడటం దుర్మార్గమన్నారు.. జిల్లాకు చెందిన మంత్రులు, ప్రజాప్రతినిధులు ఈ తీవ్రమైన విషయంపై వెంటనే స్పందించాలని, లేకపోతే వారు భవిష్యత్తులో చరిత్రహీనులుగా మిగిలిపోతారని సంకినేని హెచ్చరించారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయాలని, లేనిపక్షంలో రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మరియు భవిష్యత్తు రాజకీయాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి, ఇక్కడి పాలకులకు ప్రజలు తగిన బుద్ధి చెప్తారని స్పష్టం చేశారు. సూర్యాపేట ప్రజల ఆకాంక్షను నెరవేర్చడానికి తాము త్వరలోనే కేంద్ర రైల్వే శాఖ మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ ని కలిసి ఈ అలైన్‌మెంట్ మార్పుపై ఫిర్యాదు చేయబోతున్నామని ఆయన వెల్లడించారు. ఈ దీక్షను జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కొల్లు మధుసూదన్ రావు





దీక్షను విరమింప చేశారు. అఖిలపక్ష నాయకులు పెద్దిరెడ్డి రాజా, పెద్దిరెడ్డి గణేష్, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, టీజేఎస్ నాయకులు ధర్మార్జున్,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందారి డేవిడ్ కుమార్, మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్, తెలంగాణ ఆదబిద్దల వేదిక రాష్ట్ర అధ్యక్షులు వనితక్క, ఎరక చర్ల శోభారాణి, పద్మశాలి సంఘం జిల్లా నాయకులు అప్పం శ్రీనివాసరావు, బయ్య మల్లికార్జున్, రమణచారి, సీనియర్ జర్నలిస్ట్ భూపతి రాములు, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ , మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండి అబిద్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లమల్ల నరసింహ, అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన జిల్లా కన్వీనర్ సలిగంటి వీరేందర్, పట్టణ అధ్యక్షులు బూర మల్సూర్ గౌడ్ , మండల అధ్యక్షులు తాళ్లపల్లి మధు , మాధవరపు అనిల్ , జిల్లా నాయకులు పోలగాని ధనుంజయ్ గౌడ్, అయితగాని జానయ్య గౌడ్, పేర్వాల లక్ష్మణరావు , గట్ల ఉమేష్, గోగుల రమేష్ , ఆకారపు పరిపూర్ణ చారి ,గిలకత్తుల కరుణాకర్ , ఎల్గూరి రామ్మూర్తి గౌడ్, జోగం శ్రీనివాస్, కారింగుల ఉపేందర్, శివరాత్రి రవి, సిరిపంగి ప్రసాద్ ,బండపల్లి శ్రీనివాస్ , చెన్నబోయిన రాజేష్ , బిట్టు నాగరాజు ,అప్పాజీ ,ఆరూరి శివ , బొల్లం సాంబశివరావు, వలపట్ల మహేష్, ధరావత్ లక్ష్మణ్ , మల్యాల రామారావు ,కుశీచశీ సురేష్ , అయితగాని జనార్ధన్, కంచి లింగరాజు, బత్తుల బాబు , షేక్ సలీం పాషా ,రాపోలు ఉపేందర్ , శివ ,జోగం సాయి ,పెండ్ర కృష్ణ , ఏక స్వామి, తండ అంజయ్య , విజయ భాస్కర్ ,మహిళా నాయకురాలు గుండు కల్పన, వీరవెల్లి ఉమా ,శోభ అఖిలపక్ష నాయకులు, బుల్లెట్ ట్రైన్ సాధన సమితి సభ్యులు పాల్గొన్నారు.

-స్పైసీ హోటల్‌పై తప్పుడు ప్రచారం చేయొద్దు

-కక్షపూరితంగా హోటల్ ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నాలు బాధాకరం: యాజమాన్యం నాగేశ్వరరావు

పాల్వంచ అన్వేషనేత్రం అక్టోబర్ 05 : పట్టణంలో గత 15 సంవత్సరాలుగా భోజన ప్రియులకు నాణ్యమైన సేవలు అందిస్తూ, సుమారు 50 మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్న స్పైసీ హోటల్‌పై కొందరు కక్షపూరితంగా తప్పుడు ప్రచారం చేస్తూ హోటల్ ప్రతిష్టను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారని హోటల్ యాజమాన్యం స్పైసి నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు.
పాల్వంచ పట్టణంలో స్పైసీ హోటల్ భోజన ప్రియులకు సుపరిచితమైన హోటల్‌గా కొనసాగుతోందని, కస్టమర్లతో స్నేహపూర్వకంగా మెలుగుతూ వారికి మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో గత 15 సంవత్సరాలుగా హోటల్‌ను నిర్వహిస్తున్నామని నాగేశ్వరరావు తెలిపారు. హోటల్‌లో పనిచేస్తున్న సిబ్బందికి ఉపాధి కల్పించడంతో పాటు వారి కుటుంబాలకు జీవనాధారంగా నిలుస్తున్నామని పేర్కొన్నారు. అయితే, ఇటీవల హోటల్‌లో పనిచేస్తున్న ఒక సిబ్బంది కస్టమర్లతో దురుసుగా ప్రవర్తించడంతో యాజమాన్యం తరఫున అతడిని మందలించామని తెలిపారు. ఈ విషయాన్ని మనసులో పెట్టుకున్న సదరు వ్యక్తి యాజమాన్యంపై ఆగ్రహం పెంచుకుని, హోటల్ పేరు ప్రతిష్టలను దెబ్బతీసేందుకు అవకాశం కోసం ఎదురుచూశాడని నాగేశ్వరరావు ఆరోపించారు. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం గతంలో జరిగిన విషయాలను మనసులో పెట్టుకుని సదరు వ్యక్తి మరోసారి వివాదానికి దిగడంతో ఇరువురి మధ్య మాటామాటా పెరిగిందని తెలిపారు. అనంతరం ఈ వ్యవహారం పోలీస్ స్టేషన్ వరకు వెళ్లి ఫిర్యాదు చేసుకునే కేసు వరకు వెళ్ళే పరిస్థితి ఏర్పడిందన్నారు. అయితే ఈ వివాదాన్ని ఆసరాగా చేసుకుని కొందరు రాజకీయ మద్దతు తీసుకుని హోటల్ ఎదుట ఆందోళనకు దిగడం, బయట నుంచి వచ్చిన వ్యక్తుల ద్వారా రూ.10 లక్షలు ఇవ్వాలంటూ బహిరంగంగా ఒత్తిడి, బెదిరింపులకు పాల్పడుతున్నారంటూ నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నపాటి ఉద్యోగ సంబంధిత వివాదాన్ని పెద్దది చేసి హోటల్ యాజమాన్యంపై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. హోటల్‌లో పనిచేస్తున్న సిబ్బందితో ఎప్పుడూ స్నేహపూర్వక వాతావరణంలోనే వ్యవహరిస్తామని, కస్టమర్లకు మెరుగైన సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని నాగేశ్వరరావు తెలిపారు. వ్యక్తిగత కక్షలు, అపార్థాలను హోటల్ వ్యాపారానికి ముడిపెట్టి తప్పుడు ప్రచారం చేయడం వల్ల హోటల్‌పై ఆధారపడి జీవిస్తున్న సుమారు 50 మంది ఉద్యోగులు, వారి కుటుంబాలు ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉందన్నారు. వాస్తవాలను తెలుసుకోకుండా సోషల్ మీడియా లేదా ఇతర మార్గాల్లో తప్పుడు ప్రచారం చేయడం వల్ల హోటల్ ప్రతిష్టతో పాటు ఉద్యోగుల ఉపాధికి కూడా నష్టం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. సమస్య ఏదైనా చట్టపరమైన మార్గంలో పరిష్కరించుకోవాలని, రాజకీయ ఒత్తిళ్లు, బెదిరింపులకు పాల్పడకుండా సంబంధిత అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని హోటల్ యాజమాన్యం నాగేశ్వరరావు కోరారు.

అవినీతికి తావిస్తే కఠిన చర్యలు

పోలీస్ విధుల్లో పారదర్శకత, క్రమశిక్షణకు ప్రాధాన్యం

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్లగొండ, సెప్టెంబర్ 5 (అన్వేషనేత్రం):

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది బాధ్యతాయుతంగా, నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశించారు. పోలీసు శాఖపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని మరింత బలోపేతం చేసేలా అంకితభావంతో పనిచేయాలని సూచించారు. సోమవారం పోలీసు అధికారులు, పోలీస్‌స్టేషన్ల అధికారులతో నిర్వహించిన దృశ్య సమావేశంలో జిల్లాలో శాంతిభద్రతలు, నేర నియంత్రణ, రాత్రి గస్తీ, వాహనాల తనిఖీలు, తనిఖీ కేంద్రాలు, అమలు చర్యలు, ర్యాలీలు, ప్రజా భద్రత, గ్రామస్థాయి పోలీసింగ్, సిబ్బంది సంక్షేమం తదితర అంశాలపై సమీక్షించారు. విధుల్లో ఎలాంటి రాజకీయ, వ్యక్తిగత లేదా ఇతర ప్రభావాలకు తావులేకుండా పూర్తిగా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వ్యవహరించాలని ఎస్పీ స్పష్టం చేశారు. ఏ వర్గానికో, వ్యక్తికో అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే భావన ప్రజల్లో కలగకుండా చట్టప్రకారం అందరికీ సమానంగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీసు శాఖలో అవినీతికి ఏమాత్రం తావుండకూడదని హెచ్చరించారు. ముఖ్యంగా వాహనాల తనిఖీలు, తనిఖీ కేంద్రాలు, రాత్రి గస్తీ, అమలు చర్యలు, కేసుల దర్యాప్తు సమయంలో సిబ్బంది





డబ్బులు తీసుకున్నారనే ఆరోపణలు లేదా సమాచారం వచ్చినా తీవ్రంగా పరిగణిస్తామని స్పష్టం చేశారు. పోలీసు శాఖపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసేలా ఎవరూ వ్యవహరించరాదన్నారు. జిల్లాలో పగలు, రాత్రి నిరంతరం గస్తీ నిర్వహిస్తూ అక్రమ కార్యకలాపాలు, అసాంఘిక చర్యలు, నేరాలకు పాల్పడే వ్యక్తులపై నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. రాత్రి విధుల్లో ఉన్న సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, కార్యకలాపాలను గుర్తించి అవసరమైన చోట వెంటనే చట్టపరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో గ్రామస్థాయి పోలీసు అధికారుల ద్వారా ముందస్తు సమాచారాన్ని సేకరించాలని ఆదేశించారు. నేరాలు, అక్రమ కార్యకలాపాలు, అసాంఘిక శక్తుల కదలికలు, శాంతిభద్రతలకు సంబంధించిన సమస్యలను ముందుగానే గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి పోలీస్‌స్టేషన్ అధికారి తమ పరిధిలోని గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామస్థాయి పోలీసు అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకోవాలని సూచించారు. రాత్రి విధుల్లో ఉన్న సిబ్బంది తమ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అనుమానాస్పద పరిస్థితులు, వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ కీలక సమాచారాన్ని వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. విధి నిర్వహణలో పోలీసు శాఖ క్రమశిక్షణ, ప్రవర్తనా నియమావళి, యూనిఫాం, దుస్తుల నియమాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం, అలసత్వం, క్రమశిక్షణా రాహిత్యాన్ని ఏమాత్రం ఉపేక్షించబోమని హెచ్చరించారు. ప్రజలకు అందుబాటులో ఉండే, బాధ్యతాయుతమైన, అవినీతి రహిత, పారదర్శకమైన పోలీసింగ్ అందించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచించారు. పోలీసు శాఖ ప్రతిష్ఠ, ప్రజల విశ్వాసం ప్రతి అధికారి, సిబ్బంది పనితీరుపైనే ఆధారపడి ఉంటుందని, అందువల్ల ప్రతి ఒక్కరూ నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లాలోని పోలీసు అధికారులు, పోలీస్‌స్టేషన్ అధికారులతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సర్వోత్తమ్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలి.. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్: 05 (అన్వేషనేత్రం):

నల్లగొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి విజయానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి





పిలుపునిచ్చారు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డితో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మిర్యాలగూడ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి విజయానికి చేపట్టాల్సిన ప్రచార కార్యక్రమాలు, పట్టభద్రుల ఓటు నమోదు, ఓటర్లను చైతన్యపరిచే అంశాలపై చర్చించారు.నియోజకవర్గంలోని ప్రతి పట్టభద్రుడిని సంప్రదించి, ఓటు హక్కుకు అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకునేలా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులకు సూచించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయమే లక్ష్యంగా సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికల ప్రచారాన్ని మరింత విస్తృతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రహదారి ఇరువైపులా ముళ్ళపొదలు, చెట్ల తొలగింపు.

వాహనదారుల ఇబ్బందులకు చెక్ పెట్టిన సర్పంచ్ సోడే మహేశ్వరి.

పాల్వంచ అన్వేషనేత్రం,అక్టోబర్ 05:



సూరారం గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా సర్పంచ్ సోడే మహేశ్వరి మరో కీలక ముందడుగు వేశారు. రహదారికి ఇరువైపులా చెట్లు, ముళ్ళపొదలు విపరీతంగా పెరగడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడేది.ఎదురుగా వచ్చే వాహనాలు సరిగా కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతో,వాహనదారులు పడుతున్న ఇబ్బందులను సర్పంచ్ మహేశ్వరి ప్రవీణ్ తక్షణమే గుర్తించారు. ఈ సమస్య పరిష్కారానికి బ్లేడు బండి (జెసిబి/ట్రాక్టర్) సహాయంతో రహదారికి ఇరువైపులా ఉన్న చెట్ల కొమ్మలను,పొదలను పూర్తిగా తొలగించే పనులను దగ్గరుండి చేయించారు. రహదారిని శుభ్రం చేయించడంతో ప్రయాణం సుఖవంతమైందని స్థానిక ప్రజలు, వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.

గంజాయికి అండగా 'రాజకీయ బలం'!

పోలీసుల అదుపులో యువకుడు.. కేసు నమోదు కాకపోవడంపై ప్రశ్నలు



పాల్వంచ అన్వేషనేత్రం: నవభారత్ ప్రాంతంలో గంజాయి విక్రయాలు, వినియోగం జరుగుతున్నాయన్న సమాచారంతో పోలీసులు దాడి చేయగా.. కొందరు యువకులు పరారైనట్లు సమాచారం. ఒక యువకుడిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించినట్లు తెలిసింది. అయితే అతనిపై కేసు నమోదు కాకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కేసును నీరుగార్చేందుకు కొందరు రాజకీయ నాయకులు రంగంలోకి దిగినట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోంది. పోలీసులపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ఆరోపణలతో పాటు.. లక్షల్లో ముడుపులు చేతులు మారాయన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలకు అధికారిక ధ్రువీకరణ లేదు.మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రభుత్వం కఠిన చర్యలు చేపడుతూ.. గంజాయి రవాణా, విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది. ఇలాంటి సమయంలో గంజాయి కేసులో రాజకీయ జోక్యం ఉందన్న ఆరోపణలు చర్చనీయాంశంగా మారాయి. కేసు ఎందుకు నమోదు కాలేదు? అసలు వెనుక ఏం జరిగింది? అన్న దానిపై పోలీసులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.వివరణ కొరకు చరవాణి ద్వారా పలుమార్లు ప్రయత్నించగా ఎస్ హెచ్ వో అందుబాటులోకి రాలేదు .

సీఎస్ఐ బేతేలు ఆశ్రమంలో కోడూరి మల్లేశం 6వ వర్ధంతి వేడుకలు





హైద్రాబాద్ అన్వేషనేత్రం అక్టోబర్ 5 :

స్వర్గీయ కోడూరి మల్లేశం 6వ వర్ధంతిని పురస్కరించుకుని పరకాలలోని స్థానిక సీఎస్ఐ బేతేలు ఆశ్రమంలో విద్యార్థినీ,విద్యార్థులకు అన్నదాన కార్యక్రమాన్ని ఆయన అభిమానులు నిర్వహించారు.ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు,మాజీ 1వ వార్డు కౌన్సిలర్,సమన్వయ కమిటీ సభ్యులు మడికొండ సంపత్ కుమార్ మాట్లాడుతూ..ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విధులు నిర్వహించిన సమయంలో మల్లేశం సార్ ఎంతోమంది నిరుపేద విద్యార్థులకు అండగా నిలిచి,వారి విద్యాభ్యాసానికి సహాయ సహకారాలు అందించిన మహానీయుడని కొనియాడారు. అలాగే కౌన్సిలర్‌గా ఎన్నికై తన వార్డులోని ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముందుండి, ప్రజల కోసం నిరంతరం పనిచేసి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు బొచ్చు భాస్కర్, యూత్ కాంగ్రెస్ పరకాల మండలం ప్రధాన కార్యదర్శి సిలువేరు రాఘవ, బొచ్చు మహేష్,రవి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర రవాణా శాఖ మంత్రి ను కలిసిన మంత్రి కోటిరెడ్డి వెంకటరెడ్డి



హైద్రాబాద్,అన్వేషనేత్రం:

గుజరాత్ ఎక్తానగర్ చింతన్ శివిర్- 2026 కార్యక్రమంలో భాగంగా కేంద్ర ఉపరితల రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ను రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖకు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

గడ్డం వెంకటస్వామి కాకా పెన్షన్ ప్రదాత

హైద్రాబాద్ అన్వేషనేత్రం:

గడ్డం వెంకటస్వామి కాకా భారత కార్మిక ఉద్యమ చరిత్రలో చెరగని ముద్ర వేసిన ప్రజానాయకుడు. కార్మికులు, పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన ఆయనను కార్మిక వర్గం ప్రేమగా పెన్షన్ ప్రదాత గా గౌరవించింది.కేంద్ర కార్మిక మంత్రిగా పనిచేసిన సమయంలో కార్మికులకు సామాజిక భద్రత కల్పించే పెన్షన్ వ్యవస్థను ముందుకు తీసుకెళ్లడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ముఖ్యంగా ప్రైవేట్ రంగం, పారిశ్రామిక కార్మికుల భవిష్యత్తుకు పెన్షన్ ఒక భరోసాగా నిలిచేలా చేసిన కృషి ఆయనను కార్మికుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిపింది.సింగరేణి కార్మికుల కోసం కూడా కాకా చేసిన సేవలు విశేషమైనవి. బొగ్గు గనుల్లో జీవితాలను పణంగా పెట్టి పనిచేసిన కార్మికులకు పెన్షన్ వంటి సామాజిక భద్రత అందించేందుకు ఆయన చేసిన కృషి వేలాది కుటుంబాలకు అండగా నిలిచింది.అలాగే,



హైదరాబాద్‌లో గుడిసెల్లో నివసించే పేదల కోసం పోరాడినందుకు ఆయనను గుడిసెల వెంకటస్వామి గుడిసెల కాకా అని కూడా పిలిచేవారు. పేదల గృహ హక్కుల కోసం ఆయన చేసిన ఉద్యమాలు ఆయన ప్రజా జీవితంలో మరో గొప్ప అధ్యాయం.పీడితుల పెన్నిధి గా కూడా పేరొందిన కాకా, తన రాజకీయ జీవితాన్ని పదవుల కోసం కాకుండా పేదలు, కార్మికులు, దళితులు, అణగారిన వర్గాల హక్కుల కోసం అంకితం చేశారు

కాకా వారసత్వం

కార్మికుల సంక్షేమం, సింగరేణి కార్మికుల పెన్షన్ సమస్యలు మరియు పేదల హక్కుల కోసం ఆయన కుటుంబ సభ్యులు కూడా పోరాటాన్ని కొనసాగిస్తున్నారు. కాకా ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళికార్మికుల కన్నీటిని చూసిన నాయకుడు... పేదల గుండెల్లో నిలిచిన నాయకుడు పెన్షన్‌తో కోట్లాది కార్మిక కుటుంబాలకు భరోసా ఇచ్చిన మహానేత గడ్డం వెంకటస్వామి కాకా అమర్ రహే అమర్ రహే భైండ్ల శ్రీనివాస్ చైర్మన్ షెడ్యూల్డ్ క్యాస్ట్ డిపార్ట్మెంట్ ఖైరతాబాద్ డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ హైదరాబాద్ సెంట్రల్ తదితరులు ఉన్నారు.



గుజరాత్ లో మంత్రి బృందం పర్యటన



హైద్రాబాద్, అన్వేషనేత్రం:

గుజరాత్ చేరుకున్న మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర అధికారుల బృందం.గుజరాత్‌లోని ఎక్తానగర్, స్టాచ్యూ ఆఫ్ యూనిటీ వద్ద అక్టోబర్ 5, 6 తేదీల్లో కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అధ్యక్షతన నిర్వహించనున్న చింతన్ శివిర్--2026లో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొననున్నారు.

నేషనల్ హైవే అథారిటీ చైర్మన్ తో మంత్రి కోటిరెడ్డి వెంకటరెడ్డి



హైద్రాబాద్ అన్వేషనేత్రం:

నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్ తో భేటీ అయిన మంత్రి కోమటి రెడ్డి గుజరాత్ లోని ఎక్తానగర్ స్టాచ్యూ ఆఫ్ యూనిటీ ప్రాంగణంలో ఎన్హెచ్ఏఐ ఛైర్మన్ సంతోష్ యాదవ్ తో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ప్రత్యేకంగా భేటీ అయ్యారు.రాష్ట్ర ప్రాజెక్టుల పురోగతిపై ఈ సందర్భంగా చర్చించారు. ఈ సమావేశంలో మంత్రితో పాటు ఆర్ అండ్ బి స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ కూడా ఉన్నారు.

ఐక్యతతోనే సంఘ అభివృద్ధి

సంఘం కేవలం సమావేశాలకే పరిమితం కాకుండా సభ్యుల సంక్షేమం.... సామాజిక సేవకు వేదికగా నిలవాలన్నారు: కమ్మ కతోలిక్ సంఘ అధ్యక్షుడు కొంక శాంసన్

నల్లగొండ, సెప్టెంబర్ 5 (అన్వేషనేత్రం):సంఘ సభ్యులంతా ఐక్యతతో ముందుకు సాగుతూ కమ్మ కతోలిక్ సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు సమష్టిగా కృషి చేయాలని నల్లగొండ కమ్మ కతోలిక్ సంఘ అధ్యక్షుడు కొంక శాంసన్ పిలుపునిచ్చారు. సభ్యుల మధ్య పరస్పర సహకారం, ఆత్మీయతను మరింత పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివారం నల్లగొండలోని అశోక గార్డెన్స్‌లో నిర్వహించిన కమ్మ కతోలిక్ సంఘ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘం కేవలం సమావేశాలకే పరిమితం కాకుండా సభ్యుల సంక్షేమం, సామాజిక సేవకు వేదికగా నిలవాలన్నారు. సభ్యుల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సంఘం తరఫున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు విద్యారంగంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. ప్రతిభావంతులను గుర్తించి ప్రోత్సహించడంతోపాటు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సాధ్యమైనంత మేరకు అండగా నిలుస్తామన్నారు. వైద్య అవసరాలు ఉన్నవారికి సైతం సహాయ సహకారాలు అందించేలా భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు. సంఘంలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండేలా సభ్యులంతా పరస్పరం అండగా నిలవాలని సూచించారు. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల్లో ఎవరైనా మృతి చెందినప్పుడు ఆ కుటుంబాన్ని ఒంటరిగా భావించకుండా ఆర్థికంగా, మానసికంగా అండగా నిలుస్తామని తెలిపారు. కష్టకాలంలో సభ్యుల కుటుంబాలకు తోడుగా ఉండటమే సంఘం ప్రధాన లక్ష్యాల్లో ఒకటన్నారు. యువతను సంఘ కార్యక్రమాల్లో మరింత చురుగ్గా భాగస్వాములను చేసి, వారి ప్రతిభను వెలికితీసేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. సీనియర్ల అనుభవాలను యువతకు అందించడంతోపాటు కొత్త తరాన్ని సంఘ కార్యకలాపాల్లో భాగస్వామ్యం చేయాలని సూచించారు. క్రిస్మస్‌ను పురస్కరించుకుని డిసెంబరు 20న సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు శాంసన్ తెలిపారు. సంఘ సభ్యులు, కుటుంబ





సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. భవిష్యత్‌లో మరిన్ని సామాజిక, విద్యా, వైద్య సేవా కార్యక్రమాలు నిర్వహించి సంఘానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తామని చెప్పారు. సంఘ అభివృద్ధి ఒక్కరి వల్ల సాధ్యం కాదని, అందరి భాగస్వామ్యం, సహకారంతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. సభ్యుల సూచనలు, సలహాలను స్వీకరిస్తూ పారదర్శకంగా సంఘ కార్యకలాపాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందిస్తున్న అధికారులు, ఉపాధ్యాయులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు రెవరెండ్ ఫాదర్ బాలరాజు, రెవరెండ్ ఫాదర్ ధనరాజు, రెవరెండ్ ఫాదర్ జయ జీవన్, ఉపాధ్యక్షుడు విజయరాజు, కార్యదర్శి బల్ల అర్లయ్య, ప్రధాన కార్యదర్శి రెడ్డి మాస్ కిరణ్ కుమార్, కోశాధికారి గోరంట్ల జయంత్, అనుబంధ సభ్యులు ఆంథోనీ భాస్కర్ మారినేని, కూరపాటి కిషోర్, మార్నేని జోసెఫ్, నంబూరు నాగరాజు, ఎన్. ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మరోసారి ఎమ్మెల్సీ బరిలో పాలకూరి అశోక్

బీసీ,ఎస్సీ,ఎస్టీ నిరుద్యోగుల సమస్యలే ప్రధాన అజెండా

నల్లగొండ, సెప్టెంబర్ 5 (అన్వేషనేత్రం): గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఫలితాలను తారుమారు చేసిన పాలకూరి అశోక్ మరోసారి బరిలో నిలుస్తున్నారు. ఈసారి ఎన్నికల్లో విజయం తనదేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సోమవారం నల్లగొండ పట్టణంలోని ఎస్‌పీఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఖమ్మం, వరంగల్, నల్లగొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో 30 వేల మొదటి ప్రాధాన్యత ఓట్లు, 90 వేల రెండో ప్రాధాన్యత ఓట్లు సాధించి బీఆర్ఎస్ ఓడిపోవడానికి తానే కారణమయ్యానని, ప్రధాన పార్టీలకు ముచ్చెమటలు పట్టించానని అన్నారు. 90 శాతానికి పైగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీలను కాదని కాంగ్రెస్ పార్టీ రెండు ఎమ్మెల్సీ స్థానాలను రెడ్డి సామాజిక వర్గానికి కేటాయించి తెలంగాణ పీసీసీని రెడ్డి కాంగ్రెస్‌గా మార్చిందని ఆరోపించారు. బీఆర్ఎస్ సైతం ఓసీలకే టికెట్లు కేటాయించేందుకు ప్రయత్నిస్తోందని, అదే జరిగితే ఆ రెండు పార్టీలను బీసీలు వంద శాతం బొందపెట్టడం ఖాయమని అన్నారు. ఓట్లు మావి.. సీట్లు మీవా? అని ప్రశ్నించారు. రెండు పార్టీలు హైబ్రిడ్ మొక్కలను తెరపైకి తెస్తున్నాయని, జన సంబంధం లేని వారు, తెలంగాణ అస్తిత్వం తెలియని వారు డబ్బుల సంచులతో పోటీ చేయాలని చూస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో 42 శాతం స్థానాలు బీసీలకు కేటాయిస్తామని హామీ ఇచ్చి, అసెంబ్లీలో, కోర్టుల్లో నాటకాలు ఆడి బీసీలను నిండా ముంచిందని ఆరోపించారు. ఇప్పుడు బీసీలకు సీట్లు కేటాయించే అవకాశం ఉన్నప్పటికీ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. పది శాతం కూడా లేని ఓసీలు 70 శాతం అసెంబ్లీని కబ్జా చేశారని ఆరోపించారు. గత 15 ఏళ్లుగా నిరుద్యోగుల కోసం, తెలంగాణ సమాజం కోసం పనిచేస్తున్నానని అశోక్ తెలిపారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు తనపై 18 కేసులు పెట్టి ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా నిరుద్యోగుల పక్షమే తప్ప ఏ ప్రభుత్వానికి అంటకాగలేదని అన్నారు. ప్రాణాలను పణంగా పెట్టి మూడు సార్లు ఆమరణ నిరాహార దీక్షలు చేపట్టానని, లక్షలాది మందికి తన ఆన్‌లైన్ పాఠాల ద్వారా తక్కువ ఫీజుతో, ఉచితంగా విద్యాబోధన చేశానని తెలిపారు. నిరుద్యోగుల పక్షాన నడిరోడ్డుపై నిలబడి పోలీసుల దిగ్బంధాలను ఛేదించుకుంటూ, నిత్యం కోర్టు మెట్లు ఎక్కుతూ గొంతెత్తానని అన్నారు. ఈ నేపథ్యంలో నిరుద్యోగులు, బీసీలు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు తనకు అండగా నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏడాదిలోగా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి కేవలం 13 వేల ఉద్యోగాలు ఇచ్చి, 70 వేల ఉద్యోగాలు ఇచ్చామని అబద్ధాలు చెబుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. నిరుద్యోగులను నిండా ముంచిన పార్టీ కాంగ్రెస్ అని ఆరోపించారు. రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిరుద్యోగులు కాంగ్రెస్ పార్టీని పాతాళంలోకి తొక్కుతారని వ్యాఖ్యానించారు. రాష్ట్ర



రాజధాని హైదరాబాద్ నాన్‌లోకల్ కబ్జాలో ఉందని, పరిశ్రమలు, ఐటీ రంగం, పెట్టుబడులు, ఉద్యోగాల్లో 80 శాతం ఇప్పటికే ఆంధ్రుల గుప్పెట్లో ఉన్నాయని ఆరోపించారు. శివసేన స్ఫూర్తితో 'నాన్‌లోకల్ గో బ్యాక్' నినాదంతో ఉద్యమం చేపట్టబోతున్నట్లు ప్రకటించారు. తెలంగాణ బిడ్డలకు ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాల కల్పనే తన ఎన్నికల నినాదమని తెలిపారు. గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 ఉద్యోగాల ప్రకటన ఇచ్చిన తర్వాతే ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. పవర్ సెక్టార్‌లో 5,300 ఉద్యోగాలకు ఆర్థిక శాఖ ఆమోదం లభించినప్పటికీ ఇప్పటివరకు నోటిఫికేషన్ ఇవ్వలేదని అన్నారు. 25 వేల ఉద్యోగాలతో మెగా డీఎస్సీని ఉద్యోగ క్యాలెండర్‌లో ప్రకటించినా ఇప్పటివరకు అతీగతీ లేదని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలలను బాగు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్నవి ఊకదంపుడు ఉపన్యాసాలేనని, ఆచరణలో ఏమీ లేదని ఆరోపించారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి నిరుద్యోగులను ఉద్యోగులుగా మార్చాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు పీఆర్సీ లేదని, ఆరు డీఏలు పెండింగ్‌లో పెట్టారని విమర్శించారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు పెంచకుండా ఏజెన్సీల పేరుతో ప్రభుత్వంలోని పెద్దలు రక్తం తాగుతున్నారని ఆరోపించారు. పేరుకే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని, తెలంగాణ అస్తిత్వాన్ని ఆంధ్రుల గుప్పెట్లో పెట్టారని అన్నారు. భౌగోళిక తెలంగాణ తప్ప సామాజిక తెలంగాణ సాధ్యం కాలేదని, తెలంగాణ ఉన్నత కులాల చేతిలో బందీ అయిందని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల్లో చైతన్యం ఓటు రూపంలో వచ్చినప్పుడే సామాజిక మార్పు సాధ్యమవుతుందని అన్నారు. బీసీలందరూ ఐక్యమైనప్పుడే తమకు న్యాయం జరుగుతుందని, ఈ ఊడిగం ఇంకా ఎన్నాళ్లు కొనసాగాలని ప్రశ్నించారు. 'మేమెంతో.. మాకంత' అనే నినాదంతో చేతులు బిగించాల్సిన అవసరం ఉందన్నారు. బడ్జెట్‌లో విద్యకు 18 శాతం నిధులు కేటాయించాలని, విద్య, వైద్యం పూర్తిగా ఉచితంగా అందినప్పుడే సామాజిక తెలంగాణ సాధ్యమైనట్లుగా భావించాలని అన్నారు. ఈ సమావేశంలో కె.వి. గౌడ్, ప్రణీత్, నవీన్‌రెడ్డి, కిరణ్, రవి, కొండల్, మహేష్, సురేష్, సంధ్య, ఇందు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా పట్టణాభివృద్ధే మా లక్ష్యం

మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాది.

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ :05 (అన్వేషనేత్రం):


పట్టణాన్ని పార్టీలకు అతీతంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ మున్సిపాలిటీ ధ్యేయమని సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. సోమవారం పట్టణంలోని 43వ వార్డులో రూ. 5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ డ్రైన్, రోడ్డు పనులకు ఆమె అధికారికంగా శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, వార్డుల్లోని ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని మరియు మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. పట్టణ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా పనులు వేగవంతం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ బత్తుల



జాన్సీ రమేష్,మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మున్సిపల్ అధికారులు డి.ఇ.ప్రణయ్ రెడ్డి,ఏ.ఇ.తిరుమలయ్య మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

RNI.No. TELTEL/2010/32434
అక్షయనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

ఆట





లంకను గెలిచిన భారతం

45 పరుగులకే శ్రీలంక ఆలౌట్..

124 పరుగుల తేడాతో భరత్ విక్టరీ

విధ్వంసం సృష్టించిన ఇషాన్ కిషన్

2026 ఆసియా క్రీడల రెండో క్రికెట్ సెమీ-ఫైనల్ పూర్తిగా ఏకపక్షంగా సాగింది. ఈ టోర్నీలో తొలిసారిగా అడుగుపెట్టిన భారత్.. వర్షం వచ్చినప్పుడల్లా భారత్‌ను ఎందుకు ఛాంపియన్‌గా పరిగణిస్తారో నిరూపించింది. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ 169 పరుగులు చేసింది. ఆ తర్వాత 9.5 ఓవర్లలో శ్రీలంకను 45 పరుగులకే ఆలౌట్ చేసి.. 124 పరుగుల తేడాతో మ్యాచ్‌ను గెలుచుకుంది. ఈ మ్యాచ్‌లో భారత్ తరఫున అభిషేక్ శర్మ మోస్ట్ సక్సెస్‌ఫుల్ బౌలర్‌గా నిలిచాడు. అభిషేక్ శర్మ కేవలం 5 బంతుల్లో 2 పరుగులకే 2 వికెట్లు పడగొట్టాడు. అభిషేక్ శర్మ ఓవర్‌లోని చివరి మూడు బంతులకు శ్రీలంక వికెట్లు కోల్పోయింది. తొమ్మిది ఓవర్ల తర్వాత శ్రీలంక స్కోరు 43-7గా ఉండగా.. ఆ తర్వాతి ఐదు బంతుల్లో అభిషేక్ శర్మ బౌలింగ్ భారత్‌కు విజయాన్ని ఖాయం చేసింది. జపాన్‌లో నిషిన్ నగరంలోని కొరోగి స్పోర్ట్స్ పార్క్ స్టేడియం వేదికగా శ్రీలంక జట్టుతో జరుగుతున్న ఆసియా క్రీడల సెమీ-ఫైనల్ మ్యాచ్ లో భారత్ అద్భుతంగా రాణించింది. క్లిష్టమైన పిచ్ పై భారత్ అద్భుతంగా పోరాడి భారీ లక్ష్యాన్ని నమోదు చేసింది. నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 169 పరుగులు చేసింది. శ్రీలంక ముందు 170 పరుగు భారీ లక్ష్యాన్ని ఉంచింది. టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకున్న శ్రీలంకకు ఆరంభంలోనే అద్భుతమైన ప్రారంభం లభించింది. మొదటి 3 ఓవర్లలోనే అభిషేక్ శర్మ, సంజూ శాంసన్‌లను వరుసగా పెవిలియన్ పంపి టీమిండియాను దెబ్బతీసింది. ఇన్నింగ్స్ ఆరంభంలోనే భారత్ తడబడుతున్న సమయంలో యువ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ భయపడకుండా కౌంటర్ ఎటాక్ ప్రారంభించాడు. కేవలం 21 బంతుల్లో 38 పరుగులు సాధించి ఇన్నింగ్స్‌కు ఊపు తెచ్చాడు. వైభవ్ సూర్యవంశీ దాడితో భారత్ పవర్‌ప్లే ముగిసేసరికి 58/2 స్కోరుతో బలమైన స్థితిలో నిలిచింది. అయితే మిడిల్ ఓవర్లలో శ్రీలంక స్పిన్నర్లు మ్యాచ్ ను మళ్లీ తమ వైపు తిప్పుకున్నారు. సహన్ అరచ్చిగే బౌలింగ్‌లో వైభవ్ సూర్యవంశీ ఔట్ కాగా.. వనుజ సహన్ బౌలింగ్‌లో శ్రేయస్ అయ్యర్ (13) క్లీన్ బౌల్డ్ అయ్యాడు.

ప్రపంచకప్ కంటే గోల్డ్ మెడల్ గొప్పది


ఆసియా గేమ్స్ 2026లో బంగారు పతకం గెలవడం చాలా ప్రత్యేకమైన అనుభవమని, ప్రపంచకప్ కంటే గొప్ప విజయమని టీమిండియా ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ అన్నాడు. ఆసియా గేమ్స్ 2026లో భారత్ పురుషుల క్రికెట్ టీమ్ ఫైనల్‌కు దూసుకెళ్లిన సంగతి తెలిసిందే. గురువారం శ్రీలంకతో జరిగిన సెమీఫైనల్లో భారత్ 124 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. శనివారం జరిగే ఫైనల్లో పాకిస్థాన్‌తో శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోని భారత జట్టు అమీతుమీ తేల్చుకోనుంది. సెమీఫైనల్ విజయానంతరం బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడిన అక్షర్ పటేల్..తన అనుభవాలను పంచుకున్నాడు. గేమ్ విలేజ్‌లో ఉండటం ప్రత్యేక అనుభూతినిస్తోందని చెప్పాడు. 'ఏ జట్టు అయినా గెలవాలంటే గట్టిగా ప్రయత్నించాలి. మేం చేయాల్సింది మేం చేశాం. అయితే ఈ మ్యాచ్ ఆడేందుకు చాలా రోజులు ఎదురుచూడాల్సి వచ్చింది. వర్షం పడటం వల్ల మ్యాచ్‌లు జరగలేదు. సుదీర్ఘ విరామం తర్వాత మ్యాచ్ జరిగినప్పటికీ జట్టులోని ప్రతీ ఒక్కరూ అద్భుతమైన ప్రదర్శన కనబర్చారు. పాకిస్తాన్, బంగ్లాదేశ్ మ్యాచ్‌లు కూడా ఇదే పిచ్‌పై జరిగాయి. ఆ మ్యాచ్‌లు చూశాక ఈ వికెట్‌పై 140-150 పరుగులు చేస్తే గెలిచే అవకాశం ఉంటుందని అంచనా వేశాం. కానీ మేం అదనంగా(169) 10-15 పరుగులు ఎక్కువే చేశాం. మ్యాచ్ ఆరంభంలో బంతికి డ్రిఫ్ట్, టర్న్, బౌన్స్ బాగా లభించాయి. పాకిస్తాన్‌తో జరిగే ఫైనల్ మ్యాచ్ ఏ వికెట్‌పై ఆడిస్తారనే దానిపై ప్రస్తుతం మాకూ సమాచారం లేదు. దీని గురించి మాట్లాడాం కానీ ఇంకా ఖరారు కాలేదని చెప్పారు. అయితే ఇక్కడి మైదానంలో మూడు వికెట్లు ఉన్నాయి. మూడూ దాదాపు ఒకేలా పగుళ్లతో కనిపిస్తున్నాయి. కాబట్టి ఏ వికెట్‌పై ఆడినా పిచ్ ప్రవర్తనలో ఎలాంటి తేడా ఉండే అవకాశం లేదు. ఇక్కడి భారతీయ రెస్టారెంట్ల నుంచి పార్సిల్ తెప్పించుకొని తింటున్నాం. తిండి విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదు. ఇక్కడ మూడు, నాలుగు ఇండియన్ రెస్టారెంట్లు ఉన్నాయి. వాళ్ల ఫుడ్ బాగా వండుతున్నారు. జపాన్‌లో క్రికెట్ ఎక్కువగా ఆడరన్న విషయం తెలిసిందే. కానీ వాళ్ళు చేస్తున్న కృషి మాత్రం అద్భుతం. మైదానంతో పాటు వాతావరణం విషయంలో వాళ్ళ పరిమితుల మేరకు మంచి ఏర్పాట్లు చేశారు.

148 ఏళ్ల క్రికెట్ చరిత్రలోనే ఇదే తొలిసారి..!

క్రికెట్ చరిత్రలోనే కనీ వినీ ఎరుగని రికార్డ్‌ను టీమిండియా సొంతం చేసుకుంది. తొలి 30 ఓవర్లలోనే 300 పరుగులు చేసిన తొలి జట్టుగా చరిత్ర సృష్టించింది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా వెస్టిండీస్‌తో గౌహతి వేదికగా జరిగిన రెండో వన్డేలో టీమిండియా ఈ ఫీట్ సాధించింది. ఈ మ్యాచ్‌లో 406 పరుగుల భారీ లక్ష్యఛేదనకు దిగిన భారత్.. శుభ్‌మన్ గిల్(130 బంతుల్లో 25 ఫోర్లు, 8 సిక్స్‌లతో 217 నాటౌట్), రోహిత్ శర్మ(75 బంతుల్లో 10 ఫోర్లు, 6 సిక్స్‌లతో 101) విధ్వంసకర బ్యాటింగ్‌తో 29.1 ఓవర్లలోనే 300 పరుగులు చేసింది. మరో 39 బంతులు మిగిలి ఉండగానే ఈ భారీ లక్ష్యాన్ని ఛేదించి రికార్డ్ విజయాన్ని అందుకుంది. క్రికెట్ చరిత్రలోనే మరే జట్టు కూడా 30 ఓవర్లలోపు 300 పరుగులు చేయలేదు. రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడటంతో ఈ రికార్డ్ సాధ్యమైంది. 10 ఓవర్లలోనే 92పరుగులు చేసిన ఈ జోడీ.. 21.1 ఓవర్లలో 200 పరుగుల మైలురాయిని అందుకుంది. వన్డే క్రికెట్ చరిత్రలోనే అత్యంత వేగంగా 200 పరుగులు చేసిన జట్టుగానూ భారత్ నిలిచింది. తొలి వికెట్‌కు 255 పరుగులు జోడించిన అనంతరం రోహిత్ శర్మ ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగినా.. క్రీజులోకి వచ్చిన కోహ్లీ దూకుడుగా ఆడాడు.

RNI.No. TELTEL/2010/32434
అక్షయనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సినిమా
CINEMA



ఓటీటీలోకి 'మహేంద్రగిరి వారాహి'

తెలుగులో మైథలాజికల్ థ్రిల్లర్ సినిమాలకు క్రేజ్ భారీగానే ఉంది. డివోషనల్ ప్లస్ మిస్టరీ థ్రిల్లర్ జానర్ లో సినిమాలు చాలా అద్భుతంగా ఉంటాయి. ఇటీవల వచ్చిన మాస్ మహారాజ రవితేజ ఇరుముడి సినిమా ఇదే జానర్ లో విడుదలై బ్లాక్ బస్టర్ హిట్ కొట్టిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత అక్కినేని హీరో సుమంత్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'మహేంద్రగిరి వారాహి' మూవీకూడా ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ సాధించింది. సెప్టెంబర్ 11న థియేటర్లలో విడుదలైన ఈ సినిమా కొత్త కథ, కథనంతో ప్రేక్షకులను మెప్పించింది. ఒక రాజ వంశాన్ని పందల ఏళ్లుగా వెంటాడుతున్న ఓ వింత శాపం.. ఆ కుటుంబంలోని మగవాళ్లు 33 ఏళ్ల దాటగానే అనుమానాస్పద పరిస్థితుల్లో మరణిస్తుంటారు. అయితే అసలు ఈ శాపం ఎందుకు వచ్చింది..? దాని వెనుక మహేంద్రగిరి వారాహి అమ్మవారికి ఉన్న సంబంధం ఏంటి..? ఇలాంటి ప్రశ్నల చుట్టూనే కథ నడుస్తుంది. వినూత్నమైన స్టోరీ కావడంతో ప్రేక్షకులను మెప్పించింది. అయితే 'మహేంద్రగిరి వారాహి' మూవీ ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేస్తోంది. అక్టోబర్ 2 న ఈ మూవీ అమెజాన్ ప్రైమ్ వీడియో లో స్ట్రీమింగ్ కానున్నట్లు అధికారిక ప్రకటన వెల్లడైంది. ఇక ఈ మూవీ తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో అందుబాటులోకి రానుంది.

అన్నీ మన చేతుల్లో ఉండవు..

నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా 'ది ప్యారడైజ్'. ఇందులో జడల్ తల్లి పాత్రలో బాలీవుడ్ నటి సోనాలి కులకర్ణి నటించారనే సంగతి తెలిసిందే. సమ్మక్క అనే క్యారక్టర్ లో ఆమె అద్భుతంగా నటించారు. ఒక విధంగా సినిమా కథంతా ఆమె చుట్టూనే తిరుగుతుంది. అందుకే ఒకానొక సమయంలో ఈ చిత్రానికి 'సమ్మక్క' అనే టైటిల్ పెడితే ఎలా ఉంటుందో అని మేకర్స్ ఆలోచన కూడా చేశారు. సినిమాలో ఆమె పాత్రకు అంత ప్రాధాన్యత ఉంది. తాజాగా సోనాలి తన పాత్రపై, సినిమాపై వస్తున్న నెగెటివ్ టాక్ పై స్పందించారు. 'ది ప్యారడైజ్' మూవీకి ప్రీమియర్ షోల నుంచే డివైడ్ టాక్ ఉంది. విశ్లేషకుల నుంచి మిక్స్‌డ్ రివ్యూలు వచ్చాయి. సినిమా కోసం నటీనటులు ఎంత నిజాయితీగా కష్టపడి పనిచేసినా.. చివరకు ప్రేక్షకులపై ఎలాంటి ప్రభావం చూపుతుందో ఎవరూ ముందుగా చెప్పలేరని సోనాలి కులకర్ణి అన్నారు. తుది ఫలితం మన చేతుల్లో ఉండదని, అలా అని కష్టపడడం మానేయకూడదని పేర్కొన్నారు. ప్రతి సినిమాకు ఒకే విధమైన రిజల్ట్ రాదని, ఈ విషయాన్ని గ్రహించాలని ఆమె అన్నారు. సినిమా రిజల్ట్ గురించి ముందే ఆలోచించకుండా, కేవలం తమ పనిపై మాత్రమే నటీనటులు దృష్టి పెట్టాలని, ఒక యోగిలా పని సోనాలి సూచించారు. 'ప్యారడైజ్'కు మొదటి రోజు నుంచే మిక్స్‌డ్ రివ్యూస్ వచ్చాయని, అయితే అదే సమయంలో సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి స్పందన అందుకోవడం తనకు చాలా సంతోషంగా ఉందన్నారు సోనాలి. ముఖ్యంగా నిర్మాతకు మంచి ఫలితం దక్కడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. "మనం ఎంత అంకితభావంతో పనిచేసినా, పాత్రలో ఒదిగిపోయినా, ఫలితం మన చేతుల్లో ఉండదు. కథలో ఆ పాత్ర ఎలా సరిపోతుంది?, దర్శకుడు ఆ పాత్రను ఎలా మలిచాడు? ఎడిటర్ ఎంత వరకు న్యాయం చేశాడు?, టెక్నికల్ అంశాలన్నీ కలిసొచ్చాయా లేదా? అనే దానిపై ఫలితం ఆధారపడి ఉంటుంది" అని సోనాలి అభిప్రాయపడ్డారు. సొనాలీ కులకర్ణి మరాఠీ, హిందీ, తమిళం, గుజరాతీ చిత్రాలతో పాటుగా ఇంగ్లీష్, ఇటాలియన్ భాషల్లోనూ నటించారు. గతంలో అక్కినేని నాగార్జున నటించిన 'అగ్నివర్ష్' అనే హిందీ సినిమాలో ఆమె కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు 'ది ప్యారడైజ్' సినిమాతో టాలీవుడ్ లో అడుగుపెట్టారు. ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు రాఘవ్ జుయల్, సంపూర్ణేష్ బాబు, ఈశ్వరీ రావు, రాజా రవీంద్ర కీలక పాత్రల్లో కనిపించగా.. నానికి జోడీగా కయాదు లోహర్ నటించారు.





Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434